www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 1 | సంచిక: 287 | శనివారం, 14 మార్చి, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 1 | ISSUE : 287 | SATURDAY, MARCH 14, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## తెలంగాణ ఆర్టీసీలో మోగిన సమ్మె సైరన్

- బస్ భవన్‌లో ఆర్టీసీ ఉన్నతాధికారులకు నోటీసులు అందజేసిన జేఏసీ నేతలు
- లేబర్ కమిషనర్ కార్యాలయంలోనూ సమ్మె నోటీసు
- 14 రోజుల తరువాత నిర్ణయం తీసుకుంటామని లేఖలో స్పష్టం

2లో..

# దద్దరిల్లిన టెహ్రాన్

- వేలాది మంది హాజరైన ర్యాలీ వద్ద పెను విస్ఫోటం
- దాడి చేస్తామని ముందే హెచ్చరించిన ఇజ్రాయెల్
- అబ్రహం లింకన్ నౌకపై దాడి చేసినట్లు ఇరాన్ ప్రకటన
- ఖండించిన అమెరికా.. ఇరాన్ లొంగిపోనున్నదన్న ట్రంప్



న్యూఢిల్లీ: రాజధాని టెహ్రాన్‌లో శుక్రవారం భారీ పేలుడు సంభవించింది. పాలస్తీనా పౌరులకు మద్దతు తెలియచేస్తూ, ఇజ్రాయెల్ అంతాన్ని కోరుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే ఖుద్స్ వార్షికోత్సవం కోసం వేలాదిమంది ఇరానీయులు శుక్రవారం హాజరైన ప్రదేశం వద్ద బాంబులు వేస్తామని ఇజ్రాయెల్ హెచ్చరించిన కొన్ని గంటల్లోనే ఈ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఎంతమంది మరణించిందీ వెంటనే వివరాలు తెలియరాలేదు. అయితే ఇజ్రాయెల్ బాంబు దాడి హెచ్చరికలు, ఏదేమైనా తమ ప్రజా నిరసనలు కొనసాగించాలన్న ఇరాన్ నిర్ణయం ఇరు పక్షాల దృఢ సంకల్పాన్ని వెల్లడిస్తున్నాయి. టెహ్రాన్ సెంట్రల్‌లోని ఫిర్దోసీ చౌక్ వద్ద అమెరికా, ఇజ్రాయెల్‌కు మరణశిక్ష విధించాలని నినదిస్తూ వేలాది మంది ఇరాన్ పౌరులు ప్రదర్శన నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న ఇరాన్ న్యాయ శాఖ అధిపతి గులాంహుస్సేన్ మొహసేని ఇజీ ఒక స్థానిక టెలివిజన్ విలేకరితో మాట్లాడుతూ ఈ క్షిపణుల వానకు ఇరాన్ భయపడదని చెప్పడం కనిపించింది. ఇజ్రాయెల్ జరిపిన ఈ దాడి దాని నిస్పృహను తెలియచేస్తుందని సీనియర్ భద్రతా అధికారి అలీ లారీజానీ ప్రకటించారు.

### ఇరాక్‌లో కూలిన అమెరికా రీఫ్యూయెలింగ్ విమానం

ఇరాక్‌లో గురువారం కూలిపోయిన అమెరికన్ కేసీ-135 రీఫ్యూయెలింగ్ విమానంలోని ఆరుగురు సిబ్బంది మరణించారని అమెరికన్ సైన్యం ప్రకటించింది. ఇది ఫ్రెండ్లీ లేక శత్రువులు జరిపిన దాడి వల్ల జరిగిన ప్రమాదం కాదని అమెరికా సెంట్రల్ కమాండ్ తెలిపింది. రెండు విమానాలు రీఫ్యూయెలింగ్‌కి వెళ్లగా అందులో ఒకటి సురక్షితంగా ల్యాండ్ అయిందని తెలిపింది. ఇరాన్‌పై సైనిక ఆపరేషన్లలో భాగంగా కూలిపోయినట్లు అమెరికా బహిరంగంగా ప్రకటించిన కేసీ-135 విమానాలలో ఇది నాలుగవది. గతవారం కువైట్ జరిపిన ఫ్రెండ్లీ కాల్పుల్లో మూడు అమెరికన్ యుద్ధ విమానాలు కూలిపోయాయి. కాగా, గడిచిన 24 గంటల్లో తమ వైమానిక దళం ఇరాన్ లోని 200కు పైగా లక్ష్యాలను కొట్టిందని, అందులో క్షిపణి లాంఛర్లు, రక్షణ వ్యవస్థలు, ఆయుధ తయారీ కేంద్రాలు ఉన్నాయని సోషల్ మీడియా పోస్టులో ఇజ్రాయెల్ తెలిపింది.

### దుబాయ్‌లో భారీ పేలుళ్లు

గల్ఫ్ ప్రాంతంలోని చమురు, ఇతర మౌలిక సదుపాయాలపై ఇరాన్ దాడులు శుక్రవారం కూడా కొనసాగాయి. 50 ఇరాన్ డ్రోన్లను కూల్చివేసినట్లు సౌదీ అరేబియా వెల్లడించింది. ఒమన్‌లోని సొహర్ ప్రాంతంలో గల ఓ పారిశ్రామిక వాడలో రెండు డ్రోన్లు కూలిపోయి ఇద్దరు వ్యక్తులు మరణించినట్లు ఒమన్ వార్తాసంస్థ తెలిపింది. రానున్న దాడులను హెచ్చరిస్తూ బహ్రెయిన్‌లో సైరన్లు మార్మోగాయి. మిగతా 2లో..





## మూసీ ప్రక్షాళన చేయకుంటే భవిష్యత్తు తరాలు క్షమించవు

- కళేబరాలు, డ్రైనేజీ నీరు, ఫార్మా కాలుష్యంతో విషపుకూటంగా మూసీ
- నదీ పరివాహకంలో ఆడపిల్లలకు ప్రెగ్నెన్సీ విషయంలోనూ ఇబ్బందులు
- ఇది నివాసయోగ్యం కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థే తేల్చి చెప్పింది
- మూసీ నది పునరుజ్జీవం ఫేజ్-1పై మూసీ ఇన్‌వైట్స్ సదస్సులో సిఎం రేవంత్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 13:

మన భవిష్యత్తు తరాల కోసం చేపడుతున్న మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు విషయంలో ఎవరికీ అన్యాయం జరగనివ్వమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. "ఈ ప్రాజెక్టు ఎవరికీ వ్యతిరేకం కాదు. ఏ పేదవాడికి అన్యాయం జరగదు. ఎవరి ఆస్తులను గుంజుకోవడం లేదు. మన అందరి భవిష్యత్తు కోసం చేపట్టిన ప్రాజెక్టు. హైదరాబాద్‌ను గొప్ప అభివృద్ధి చెందిన నగరంగా నిలబెట్టాలన్న ఆశయం. అందరూ సహకరిస్తేనే సాధ్యమవుతుంది. ముందుకు వెళ్లడానికి సూచనలు ఇవ్వండి". అని ముఖ్యమంత్రి కోరారు. మూసీ నది పునరుజ్జీవం ఫేజ్-1పై ప్రభుత్వం ఏర్పాటు చేసిన మూసీ ఇన్‌వైట్స్ సదస్సులో సిఎం రేవంత్ ప్రసంగించారు. మిగతా 2లో..




## మాజీ డీజీపీ హెచ్‌జే దొర కన్నుమూత

- కిడ్నీ వ్యాధితో బాధపడిన మాజీ పోలీస్ బాస్
- సీఎం రేవంత్, మాజీ సిఎం కేసీఆర్ సంతాపం

2లో..

# మార్చిలోనే మండుతోంది

- నెల ఆరంభం నుంచే బాణుడు ప్రతాపం
- రాష్ట్రంలో 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- భద్రాద్రి-కొత్తగూడెం, నల్లగొండ, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో నిప్పులు కురిపించిన భానుడు
- ఆయా జిల్లాల్లో 40.4 డిగ్రీల నుంచి 40.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు
- ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 13:

ఈ ఏడాది కాస్త ముందుగానే వేసవి పలకరించింది. మార్చి నెల ఆరంభం నుంచే బాణుడు ప్రతాపం చూపుతున్నాడు. తొలిసారి దేశ వ్యాప్తంగా పలు చోట్ల వడగాల్పులు వీశాయి. రాష్ట్రంలో మండే ఎండలు కాస్తున్నాయి. గురు, శుక్రవారాల్లో వివిధ జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు ఏకంగా 40 డిగ్రీలు దాటడం ఆందోళన కలిగిస్తున్నది. మండే ఎండలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శుక్రవారం భద్రాద్రి-కొత్తగూడెం, నల్లగొండ, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో భానుడు నిప్పులు కురిపించాడు. ఆయా జిల్లాల్లో 40.4 డిగ్రీల నుంచి 40.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేశారు. అదే విధంగా జగిత్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నారాయణపేట, పెద్దపల్లి జిల్లాల్లో 39.6, జనగామ, మంచిర్యాల జిల్లాల్లో 39.5 డిగ్రీల చొప్పున నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. హైదరాబాద్‌లో 37.3డిగ్రీలు నమోదయ్యాయి. శనివారం సాధారణ ఉష్ణోగ్రతలు మరో 2 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉన్నట్టు అధికారులు హెచ్చరించారు. ఆదివారం నుంచి వరుసగా మూడురోజుల పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ముఖ్యంగా ఉత్తర భారతంలోని గుజరాత్‌లోని సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు చేసుకున్నాయి. సౌరాష్ట్ర, మిగతా 2లో..




2లో..

## కొత్త పార్టీ పేరు ప్రకటించిన శశికళ

- 'ఆల్ ఇండియా పురచ్చి తలైవార్ మక్కల్ మున్నేత్ర కజగం' అని నామకరణం
- రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తామని ప్రకటన

# గ్యాస్ కొరత లేకుండా చూస్తాం

## ఆ బాధ్యత మాదే: మంత్రి ఉత్తమ్



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 13:

దేశవ్యాప్తంగా నెలకొన్న ఇంధన, గ్యాస్ సరఫరా పరిణామాలపై తెలంగాణ ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టింది. అత్యవసర సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరా అనేది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని గుర్తు చేస్తూ.. ప్రస్తుత పరిస్థితులపై మంత్రి ఉత్తమ్ పలు కీలక వివరాలను వెల్లడించారు.

### కేంద్రం గైడ్ లైన్స్.. రాష్ట్ర ప్రభుత్వ చర్యలు

మార్కెట్‌లో కొంత మేర గ్యాస్ కొరత ఉందని కేంద్ర ప్రభుత్వమే స్వయంగా ప్రకటించిందని, దానికి అనుగుణంగా రాష్ట్రాలకు కొన్ని మార్గదర్శకాలను జారీ చేసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

**ఉత్పత్తి పెంపు:** LPG ప్రొడక్షన్‌ను పెంచామని కేంద్రం తెలిపిందని, ఈ నేపథ్యంలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో సమన్వయం కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

**కిరోసిన్ సప్లై:** తెలంగాణ రాష్ట్రానికి 1740 కిలో లీటర్ల కిరోసిన్ సరఫరా చేస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి పేర్కొన్నారు.

**రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ:** కమాండ్ కంట్రోల్ రూమ్

**స్టేట్ లెవల్ కమిటీ:** ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (CS) నేతృత్వంలో సివిల్ సప్లై కమిషనర్, పోలీస్ అధికారులు, ఇతర ఉన్నతాధికారులతో రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు.

**జిల్లా స్థాయి కమిటీలు:** ప్రతి జిల్లాలో కలెక్టర్, ఎస్పీ, వైద్య అధికారులు LPG కంపెనీ ప్రతినిధులతో కూడిన కమిటీలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తాయి.

**కమాండ్ కంట్రోల్ రూమ్:** హైదరాబాద్‌లోని సివిల్ సప్లై కార్యాలయంలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి, సరఫరాలో అంతరాయాలను నివారిస్తున్నారు.

### హోటల్స్, రెస్టారెంట్ల విజ్ఞప్తి

తమను కూడా అత్యవసర సేవల కింద గుర్తించి సిలిండర్లు సరఫరా చేయాలని హోటల్, రెస్టారెంట్ యజమానులు చేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అత్యవసర సేవలకు గ్యాస్ కొరత లేకుండా చూసే పూర్తి బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని ఉత్తమ్ చెప్పారు.



## విజయోస్తు

- నేటి నుంచి టెన్త్ పరీక్షలు
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతి

2లో..




## విమాన ప్రయాణికులపై సర్‌చార్జీ బాదుడు!

- నేటి నుంచి పెరగనున్న ఇండిగో టికెట్ రేట్లు
- ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో విమాన ఇంధన ధరలకు రెక్కలు

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావం విమానయాన రంగాన్నీ తాకింది. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో విమానఇంధన ధరలకు రెక్కలు రావడంతో విమానయాన సంస్థలు ఆ భారాన్ని ప్రయాణికులపై మోపేందుకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే టాటా గ్రూప్‌కు చెందిన ఎయిరిండియా టికెట్ ధరపై ఇంధన సర్‌చార్జీ విధిస్తుండగా.. మార్చి 14నుంచి చార్జీలను పెంచాలని మిగతా 2లో..

# మూసీ ప్రక్షాళన చేయకుంటే భవిష్యత్తు తరాలు క్షమించవు




(మొదటి పేజీ తరువాయి)

మూసీ చారిత్రక పరిణామాలు, ప్రాజెక్టు లక్ష్యాలు, దాని ఆవశ్యకతను వివరిస్తూ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడంలో ప్రజాప్రతినిధులు, నిపుణులు, నిష్ణాతులు, పౌరులు తమ సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నిపుణులు, వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులు హాజరైన ఈ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "ఈ ప్రాజెక్టు వల్ల ఎవరికీ అన్యాయం జరగదు. నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వడంపై సలహాలు సూచనలు ఇవ్వండి. మూసీ ప్రతిపాదిత ప్రాజెక్టు వెంట మొత్తంగా 10 వేల పేద కుటుంబాలున్నాయి. ఇప్పటికే డేటా సేకరించాం. వారందరికీ డబుల్ బెడ్రూమ్ ఇళ్లను సిద్ధం చేశాం. అయితే, దూరప్రాంతాలకు వెళ్లడం వల్ల చిన్న చిన్న పనులు చేసుకునే వారు ఉపాధి కోల్పోతామని అంటున్నారు. అందుకని సమీప ప్రాంతాల్లోనే ఇండ్లు కట్టించే ఏర్పాటు చేస్తున్నాం. ఎవరికీ నష్టం చేయం. వారితో నాకు శత్రుత్వం ఏముంటుంది. పేదల్లో దుఃఖాన్ని దూరం చేసే ప్రయత్నం చేస్తున్నాం. నా ఆలోచనలన్నీ పేదల వెంటే ఉన్నాయి. ఏ పేదవాడికి అన్యాయం చేయం. ఏ పేదవాడిని నిరాశ్రయులుగా చేయబోం. పేదలకు నష్టం కలిగించడానికి, కొంతమంది రియల్ ఎస్టేట్ సంస్థల ఆర్థిక ప్రయోజనాల కోసమో పనిచేయడం లేదు. ఈ రాష్ట్రాన్ని, నగరాన్ని గొప్ప అభివృద్ధి చెందిన నగరంగా నిలబెట్టాలని అనుకుంటోంది. ఇందులో మనమంతా భాగస్వాములం. చరిత్రను ఒకసారి గమనిస్తే, నది పరీవాహక ప్రాంతాల్లోనే నాగరికత విలసిల్లింది. నదులు, సముద్రం, నీటి ప్రవాహాలు ఉన్న ప్రాంతాలే అధికంగా అభివృద్ధి చెందాయి. థేమ్స్, హడ్సన్ నదులు, సింగపూర్, సియోల్, దుబాయ్, అహ్మదాబాద్ సబర్మతీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులు... ఎన్నింటినో గమనించిన తర్వాత తెలంగాణ కూడా ఆర్థిక ప్రగతిని సాధించాలని, అభివృద్ధి నిరోధకులుగా ఉంటే భావి తరాలు క్షమించవని మూసీ రివర్ ఫ్రంట్ కార్యక్రమాన్ని చేపట్టాం. 1908లో మూసీకి ఉప్పెన వచ్చి వేలాది మంది మరణించిన సందర్భంలో ఆనాటి నిజాం వరద నివారణ, జంట నగర ప్రజల దాహార్తిని తీర్చడానికి వందేళ్ల కిందట ఒక గొప్ప విజన్‌తో ఉస్మాన్‌సాగర్, నిజాంసాగర్‌లను నిర్మించిన చరిత్రను విస్మరించరాదు. ఎంతో దూరదృష్టితో వందేళ్ల కిందట గొప్ప గొప్ప ప్రాజెక్టులు, వారసత్వ సంపదను సృష్టించి మేటి నగరంగా అందించారు. అలాంటి నగరాన్ని ఇలాగే వదిలేద్దామా. ప్రపంచంలో వస్తున్న మార్పులు, పర్యావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ముందుకు వెళదామా. మన రాజకీయ అవకాశాల కోసం చరిత్రను కాలగర్భంలో కలిపేద్దామా. రాజకీయ ప్రయోజనం కోసం తప్పుడు ప్రచారం చేయొద్దు. ప్రాజెక్టుకు సహకరించకపోయినా పర్లేదు. కానీ అడ్డురాకండి. మూసీ పునరుద్ధరణ ప్రాజెక్టుపై శాసనసభలో కూడా చర్చకు పెడతాం. అందరూ తమ అభిప్రాయాలు చెప్పాలి. అందరి సలహాలు స్వీకరిస్తాం. ప్రాజెక్టు కోసం ఎంతో కసరత్తు చేశాం. గ్లోబల్ టెండర్లు పిలిచి కన్సల్టెంట్లను నియమించాం. హైదరాబాద్ నగర జనాభా 1.34 కోట్లుంటే, మరో 25 ఏళ్లలో 2.5 కోట్లకు చేరనుంది. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నప్పుడు భావి తరాలకు అవసరమైన నిర్ణయాలు తీసుకోవద్దా. మూసీ వెంట నివాసం ఏర్పాటు చేసుకున్న వారి గురించి సానుభూతితో మాట్లాడుతున్నాం. మూసీ కిందనున్న నల్గొండ ప్రజల గురించి కూడా ఆలోచన చేయాలి. విపరీతమైన వ్యర్థాలు, పారిశ్రామిక కాలుష్యం, కళేబరాలతో కాలకూట విషంతో నల్గొండ ప్రజల జీవితాలు అతలాకుతలమవుతున్నాయి. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుపై కొందరు ఉద్దేశపూర్వకంగా, కొందరు సంపూర్ణ సమాచారం లేకపోవడం వల్ల ఒక రకమైన ఆందోళన తలెత్తింది. ప్రజలు ఒక బాధ్యతతో, విశ్వాసంతో నమ్మి అధికారం అప్పగించినప్పుడు, కాపలాదారుడిగా ఉంటాం. మా ఆలోచన ఎవరికో నష్టం కలిగించాలని కాదు. ఎవరైనా కావాలని, కోరుకుని మూసీ వెంట జీవించాలని అనుకుంటారా. నిలువ నీడ లేని వాళ్లే మూసీ పరీవాహక ప్రాంతంలో నివసిస్తున్నారు. ఈ ప్రాజెక్టు గురించి రకరకాలుగా మాట్లాడుతున్నారు. మూసీకి అటో కి.మీ, ఇటో కి.మీ కూల్చేస్తాడని ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. ఈ ప్రాజెక్టులో మానవీయ కోణాన్ని ఎక్కడా విస్మరించలేదు. మూసీ వెంట దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్న పేదవారితో చెలగామాడకండి. గాంధీ విగ్రహం కోసం 5 వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దాదాపు 75 కోట్లకు మించి ఖర్చు చేయడం లేదు. మొత్తం ప్రాజెక్టు 6500 నుంచి 7 వేల కోట్లకు మించి లేదు. ఏఐ వంటి సాంకేతిక విప్లవాన్ని ఎలాగూ ఆపలేం. ఏఐ వల్ల వైట్ కాలర్ ఉద్యోగాలు ప్రమాదంలో పడుతున్నప్పుడు, బ్లూ కాలర్ ఉద్యోగాలు సృష్టించొద్దా. మూసీ ఒక పర్యటక కేంద్రంగా, నైట్ ఎకానమీగా, ఆర్థిక అభివృద్ధి కోసం చేయొద్దా. నేను కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతా. మనం చేసిన మంచి, చెడు ఇక్కడే ఉంటాయి. భగవంతుడు నాకిచ్చిన అవకాశానికి సార్ధకత చేకూరాలని కోరుకుంటున్నా. ప్రకృతికన్నా మనం గొప్పవాళ్లం కాదు. ఇది కోట్లాది మంది నగర ప్రజల భవిష్యత్తు. దీన్ని కాపాడుకుందామా. కాలానికి వదిలేద్దామా. ఏం కావాలో సలహాలు ఇవ్వండి. వెబ్‌సైట్‌లో మీ అభిప్రాయాలను తెలియజేయండి. మంచిని తప్పకుండా స్వీకరిస్తాం. కుట్ర సిద్దాంతానికి ముగింపు పలకండి. నేను మీలో ఒకడిని. అందరం కలిసి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్దాం. ప్రపంచంతో పోటీపడే విధంగా హైదరాబాద్ ను ఒక అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దుకుందాం..." అని ముఖ్యమంత్రి గారు భావోద్వేగంతో చెప్పారు.

తొలుత ఈ సమావేశంలో మూసీ నది పూర్వోత్తరాలు, ప్రస్తుత స్థితిగతులు, నగర ప్రజల భవితవ్యం, నది పునరుజ్జీవం ఆవశ్యకత, ఆవసరం, ప్రపంచ వ్యాప్తంగా రివర్‌ఫ్రంట్‌ల ప్రాముఖ్యత, మూసీ రివర్‌ఫ్రంట్‌లోని ప్రధాన అంశాలతో పాటు 'రివర్ మూసీ రెన్యూవేషన్ ఫేజ్-1 సమగ్ర స్వరూపాన్ని మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ ఈవీ నర్సింహారెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

# విజయోస్తు..

**హైదరాబాద్, మార్చి 13 (వార్త వేదిక సూర్య):**

నేటి నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి వార్షిక పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయి. ఐదు నిమిషాల వరకు ఆలస్యంగా చేరుకునే విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నారు. కానీ పరీక్ష సమయానికి అరగంట ముందుగానే విద్యార్థులు కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలను సులభంగా తెలుసుకునేందుకు హాల్‌టికెట్‌పై క్యూఆర్ కోడ్ ముద్రించారు. ఆన్‌లైన్‌లో కూడా హాల్ టిటెట్ డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు . ఏప్రిల్ 16 వరకు పరీక్షలు జరుగనున్నాయి. పరీక్ష కేంద్రాల్లో అన్ని సౌకర్యాల కల్పించాలరు.

## తెలంగాణ ఆర్టీసీలో మోగిన సమ్మె సైరన్

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 13:**

తెలంగాణ ఆర్టీసీలో మరోసారి సమ్మె సైరన్ మోగింది. టీజీఎస్ ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు. శుక్రవారం నాడు బస్ భవన్‌లో ఆర్టీసీ ఉన్నతాధికారులకు జేఏసీ నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు. అనంతరం లేబర్ కమిషనర్ కార్యాలయంలో సమ్మె నోటీసు ఇచ్చారు జేఏసీ నేతలు. ఆర్టీసీ సమ్మె తేదీపై 14 రోజుల తరువాత నిర్ణయం తీసుకుంటామని.. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్లడం ఖాయమని జేఏసీ నేతలు తేల్చి చెప్పారు.

**జేఏసీ నేతల డిమాండ్లివే..**

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే చేపట్టాలి.

2021 వేతన సవరణ 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలి.

మహాలక్ష్మి పథకం కింద ప్రతినెలా రూ.350 కోట్లు కోత లేకుండా ఇవ్వాలి.

పాత బకాయిలు రూ.2,500 కోట్లు వెంటనే విడుదల చేయాలి.

ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.

ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి.

అన్ని కేటగిరీల్లో పనిచేసే ఉద్యోగులపై అధిక పనిభారం తగ్గించాలి.

## విమాన ప్రయాణికులపై సర్‌చార్జీ బాదుడు!

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించినట్లు ఇండిగో సంస్థ శుక్రవారం ప్రకటించింది. దేశీయ, అంతర్జాతీయ విమాన టికెట్లపై రూ.400 నుంచి రూ.2300 వరకు ఇంధన సర్‌చార్జీలను విధిస్తున్నట్లు ఇండిగో ప్రకటించింది. విమాన సంస్థల నిర్వహణ ఖర్చులో ఇంధనానికే వెచ్చించాల్సి ఉండడంతో, విమాన ఇంధన ధరల్లో స్వల్పమార్పు వచ్చినా నేరుగా టికెట్ ధరపై ప్రభావం చూపుతోంది. ఎయిరిండియా మార్చి 12 నుంచే సర్‌చార్జీ పేరుతో దేశీయ విమానాలు, సార్క్ దేశాల ప్రయాణాలపై రూ.399చొప్పున అదనంగా వసూలు చేస్తోంది. మార్చి 18నుంచి యూరప్ టికెట్లపై సర్‌చార్జీ 25 డాలర్లు పెరిగి 125 డాలర్ల(సుమారు రూ.10,400)కు, ఆస్ట్రేలియా-అమెరికా వెళ్లే విమానాలకు 50 డాలర్లు పెరిగి 200 డాలర్ల(రూ.16,600)కు చేరుతుంది.

# ఇండియాకు చేరిన ఆయిల్ ట్యాంకర్లు

**ముంబై, మార్చి 13, (వార్త వేదిక సూర్య):**

అమెరికా-ఇరాన్ యుద్ధం కారణంగా ఏర్పడిన దిగజారుతున్న పరిస్థితి ముడి చమురు సరఫరాను తీవ్రంగా ప్రభావితం చేసింది. హోర్ముజ్ జలసంధి మూసివేయడం వల్ల గల్ఫ్ దేశాల నుండి భారతదేశానికి ముడి చమురు సరఫరా దాదాపుగా నిలిచిపోయింది. ఈ క్లిష్ట సమయంలో భారత్ తొలి క్రూడాయిల్ ట్యాంకర్‌ను అందుకుంది. సౌదీ అరేబియా ముడి చమురును రవాణా చేస్తున్న భారత జెండాతో కూడిన ట్యాంకర్ ఆర్థిక రాజధాని ముంబై చేరుకుంది. భారతీయుడి నాయకత్వంలో రెండు రోజుల క్రితం హోర్ముజ్ జలసంధిని క్లియర్ చేసి ముంబై ఓడరేవులో ఆగింది. అమెరికా – ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై దాడి చేసినప్పటి నుండి సముద్ర రాకపోకలు దాదాపుగా నిలిచిపోయాయి. జలమార్గాన్ని సురక్షితంగా రవాణా చేసిన మొదటి భారతదేశం నౌకగా నిలిచింది.హోర్ముజ్ జలసంధి ప్రపంచంలోని అత్యంత కీలకమైన వాణిజ్య మార్గాలలో ఒకటి. ప్రపంచంలోని ముడి చమురులో దాదాపు ఐదవ వంతు ఈ జలసంధిని దాటుతుంది. మధ్యప్రాచ్యం యుద్ధం కారణంగా వాణిజ్య నౌకలను టార్గెట్ చేస్తూ ఇరాన్ దాడి చేసింది. చైనాకు వెళ్లేవి తప్ప ఇతర జలమార్గాల ద్వారా చమురు రవాణాను అనుమతించబోమని బెదిరించింది. ఇటువంటి పరిస్థితుల్లో భారత నౌక హోర్ముజ్ దాటుతూ సురక్షితంగా బయటపడింది.షెన్‌లాంగ్ ఓడ 1,35,335 మెట్రిక్ టన్నుల ముడి చమురును తీసుకువచ్చింది. ఇది జవహర్ ద్వీపంలో బెర్తు చేయడం జరిగింది. ముడి సరుకును విడుదల చేయడం ప్రారంభించింది" అని ముంబై పోర్ట్ అథారిటీ డిప్యూటీ కన్జర్వేటర్ ప్రవీణ్ సింగ్ తెలిపారు. ముడి చమురు తూర్పు ముంబైలోని మహుల్‌లోని శుద్ధి కర్మాగారాలకు వెళ్తుంది.షెన్‌లాంగ్ షిప్పింగ్ లిమిటెడ్ యాజమాన్యంలో ఏథెన్స్‌కు చెందిన డైనకామ్ ట్యాంకర్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ నిర్వహణలో ఉన్న ఈ ట్యాంకర్ వివరాల కోసం చేసిన అభ్యర్థనకు షిప్పింగ్ మంత్రిత్వ శాఖ వెంటనే స్పందించలేదు. "ఓడలో 29 మంది భారతీయ, పాకిస్తానీ, ఫిలిప్పీన్స్ సిబ్బంది ఉన్నారు, ఓడ కెప్టెన్ సుక్షాంత్ సింగ్ సంధు. ఓడ సరుకును విడుదల చేయడానికి దాదాపు 36 గంటలు పడుతుంది" అని ముంబైలోని షెన్‌లాంగ్‌ను నిర్వహిస్తున్న అట్లాంటిక్ గ్లోబల్ షిప్పింగ్‌లో పనిచేస్తున్న జితేంద్ర జాదవ్ అన్నారు.ట్యాంకర్ సురక్షితంగా ప్రయాణించడం వల్ల ఆసియాలోని మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో ఇంధన కొరతపై పెరుగుతున్న కొన్ని ఆందోళనలు తగ్గుతాయి. ఎందుకంటే భారతదేశ ముడి మరియు గ్యాస్ సరఫరాలలో సగానికి పైగా జలసంధి గుండా వెళతాయి. అయితే, యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి 28 భారతీయ జెండా ఉన్న ఓడలు ఇప్పటికీ జలమార్గంలో ఉన్నాయని భారతదేశ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ తెలిపింది.యుద్ధం ప్రారంభమైనప్పుడు హోర్ముజ్ జలసంధిలో తూర్పున ఉన్న ఎనిమిది భారతీయ జెండా ఉన్న ఓడలను సురక్షితమైన సముద్రాలకు తరలించారు.ఇప్పుడు, భారతదేశం రష్యా నుండి పెద్ద మొత్తంలో ముడి చమురును అందుకుంటోంది. మార్చి మొదటి 11 రోజుల్లోనే, రష్యా నుండి భారతదేశం చమురు కొనుగోళ్లు సుమారు 45% పెరిగాయి.

# దద్దరిల్లిన టెహ్రాన్

(మొదటి పేజీ తరువాయి)

దుబాయ్‌లోని పర్యాటక, వాణిజ్య కేంద్రం వద్ద భారీ మంటలు చెలరేగాయి. అయితే కూల్చివేసిన క్షిపణి శకలాల నుంచి వచ్చిన మంటలని అధికారులు చెప్పారు. దుబాయ్ లోని ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సెంటర్ భవనాన్ని ఢీకొనడానికి వచ్చిన క్షిపణిని అడ్డుకోవడంతో దాని శకలాలు తగిలి భవనం కొద్దిగా దెబ్బతిందని అధికారులు చెప్పారు. ఇరాన్ సుప్రీం అయతుల్లా ఖమేనీ స్థానంలో బాధ్యతలు చేపట్టిన ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీ ఆచూకీని తెలియజేస్తే 10 మిలియన్ డాలర్లు (రూ. 92,47, 48,000) బహుమతిగా ఇస్తామని అమెరికా ప్రకటిం చింది. ఈ విషయాన్ని యూఎస్ న్యాయ శాఖ శుక్రవారం వెల్లడించింది. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్(ఐఆర్‌జీసీ) ప్రపంచమంతా ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహించడానికి ప్రయత్నిస్తున్నదని యూఎస్ ఆరోపించింది.

**అబ్రహం లింకన్ నౌకపై దాడి చేశాం : ఇరాన్**

అమెరికా విమాన వాహక యుద్ధ నౌక యూఎస్ఎస్ అబ్రహం లింకన్‌పై క్షిపణులు, డ్రోన్లతో దాడి చేసినట్లు ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డు కోర్ (ఐఆర్‌జీసీ) గురువారం ప్రకటించింది. తమ దాడుల్లో భారీగా దెబ్బతిన్న అణుశక్తి సామర్థ్యం గల అబ్రహం లింకన్ ప్రాంతీయ జలాల నుంచి నిష్క్రమిస్తున్నదని ఐఆర్‌జీసీ తెలిపింది. ఒమన్ సముద్ర తీరం సమీపం నుంచి నిర్వహిస్తున్న నౌక నుంచి అబ్రహం లింకన్ లక్ష్యంగా దాడులు జరిపినట్లు ఐఆర్‌జీసీ వెల్లడించినట్లు ఇరానియన్ ప్రభుత్వ మీడియా ప్రెస్ టీవీ పేర్కొన్నది.

**ఇరాన్ లొంగిపోనున్నది : ట్రంప్**

ఇరాన్ లొంగిపోనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జీ7 దేశాలతో జరిగిన వర్చువల్ సమావేశంలో ప్రకటించారు. మనందరినీ బెదిరిస్తున్న క్యాన్సర్‌ని తాను వదిలించినట్లు ట్రంప్ అమెరికన్ సైన్యం గురించి గొప్పగా ఈ సమావేశంలో తన మిత్ర దేశాలకు వెల్లడించినట్లు జీ7 దేశాలకు చెందిన ముగ్గురు అధికారులను ఉటంకిస్తూ ఆక్సియోస్ వార్తాసంస్థ పేర్కొన్నది. ఇరాన్ కొత్త నాయకుడు ఎవరో ఎవరికీ తెలియదని, లొంగుబాటు గురించి ప్రకటించడానికి కూడా ఎవరూ లేరని ట్రంప్ వ్యాఖ్యానించినట్లు ఆక్సియోస్ తెలిపింది. ఇరాన్ నాయకత్వాన్ని మతిభ్రమించిన నీచులుగా అభివర్ణిస్తూ వారిని చంపడం తమకు గొప్ప గౌరవమని ట్రంప్ పేర్కొన్నట్లు వార్తాసంస్థ చెప్పింది.

**ఒమన్‌లో ఇద్దరు భారతీయులు మృతి**

ఒమన్ రాజధాని మస్కట్‌పై ఇరాన్ జరిపిన డ్రోన్ దాడుల్లో ఇద్దరు భారతీయులు ప్రాణాలు కోల్పోయారని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. మరో 11 మంది గాయపడగా, ఇందులో 10 మంది భారతీయులే ఉన్నారని తెలిపింది. 'అల్-అవామీ ఇండస్ట్రియల్ ఏరియా'పై ఇరాన్ డ్రోన్ దాడులు చేసిందని 'అల్ జజీరా' వార్తా కథనం తెలిపింది. 'మస్కట్‌కు సమీపంలోని సోహర్ సిటీపై ఇరాన్ డ్రోన్ దాడులకు దిగింది.

# మాజీ డీజీపీ హెచ్‌జే దొర కన్నుమూత

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 13:**

ఉమ్మడి రాష్ట్ర మాజీ డీజీపీ హెచ్‌జే దొర కన్నుమూశారు. దీర్ఘకాలికంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న 83 ఏండ్ల దొర నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. నిమ్స్‌లోనే దొర శుక్రవారం తుదిశ్వాస విడిచారని కుటుంబసభ్యులు తెలిపారు. దొర మృతి పట్ల మాజీ సీఎం కేసీఆర్ ప్రగాఢ సంతాపం తెలిపారు. దొర మరణవార్త తెలుసుకున్న డీజీపీ శివధర్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్‌కుమార్, నగర సీపీ వీసీ సజ్జనార్ దవాఖానకు వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. దొర తరచూ నిమ్స్‌లో డయాలసిస్ చేయించుకునే వారు. శుక్రవారం ఉదయం కూడా డయాలసిస్ అనంతరం బంజారాహిల్స్‌లోని ఇంటికి వెళ్లిన దొర ప్రమాదవశాత్తు బాత్‌రూమ్‌లో పడిపోయినట్టు తెలిసింది. అపస్మారక స్థితికి చేరిన ఆయనను కుటుంబసభ్యులు వెంటనే నిమ్స్‌లో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు.

**నాలుగు దశాబ్దాల సర్వీసు**

1965 బ్యాచ్‌కు చెందిన హెచ్‌జే దొర 1943లో ఏపీలోని శ్రీకాకుళం జిల్లాలో జన్మించారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు పోలీసు రంగానికి తన సేవలందించారు. తన సుదీర్ఘ కెరీర్‌లో వామపక్ష తీవ్రవాదాన్ని అరికట్టేందుకు, హింసను తగ్గించేందుకు విశేష కృషి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన అందించిన విశిష్ట సేవలకు గాను ప్రభుత్వం 'పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ'తో సత్కరించింది. రాష్ట్రపతి చేతుల మీదుగా ఆయన ఈ పతకాన్ని అందుకున్నారు. ఐపీఎస్ శిక్షణ అనంతరం ఆయన హైదరాబాద్‌లో డీసీపీగా తన ఉద్యోగ జీవితం ప్రారంభించారు. ఆ తర్వాత కృష్ణా జిల్లా ఎస్పీగా, సీబీఐలో కూడా ఎస్పీగా పనిచేశారు. స్టేట్ ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గా, సీఐడీ అధిపతిగానూ సేవలందించారు. ఆయన 1996లో ఉమ్మడి రాష్ట్ర డీజీపీగా నియమితులై సుమారు ఆరేండ్ల పాటు 2002 వరకు కొనసాగారు. డీజీపీగా ఉద్యోగ విరమణ చేసిన అనంతరం సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌లో కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. కొంతకాలం సీఐఎస్ఎఫ్ డైరెక్టర్‌గా జనరల్‌గా కూడా ఉన్నారు. ఆయన ఒలింపిక్స్, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. 1989 నుంచి 1992 వరకు ఏపీఎస్‌ఆర్టీసీ వైస్‌చైర్మన్‌గా, ఎండీగా కూడా సేవలందించారు. 'ఇంపాక్ట్ ఆఫ్ ట్రైనింగ్ ఆన్ ది పెర్ఫార్మెన్స్ ఆఫ్ ఐపీఎస్ ఆఫీసర్స్', 'ఎన్టీఆర్‌తో నేను' అనే రెండు పుస్తకాలు రాశారు. జర్నీ త్రూ టర్బులెంట్ టైమ్స్ శీర్షికతో తన ఆత్మకథను కూడా రాసుకున్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా, డీజీపీగా పనిచేయడంతో పాటు, సీఐఎస్ఎఫ్ డీజీగా, కేంద్ర విజిలెన్స్ కమిషనర్‌గా అనేక హోదాల్లో సేవలు అందించారని గుర్తుచేసుకున్నారు. పోలీసు శాఖలో పలు సంస్కరణలు తీసుకురావడంతో పాటు ఆ శాఖను ప్రజలకు చేరువ చేయడంలో వారెంతో కృషి చేశారని పేర్కొన్నారు. హెచ్‌జే దొర గారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి గారు ప్రగాఢ సానుభూతిని, తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు.

**పోలీసు సంస్కరణలకు ఆద్యుడు: కేసీఆర్**

ఉమ్మడి రాష్ట్ర డీజీపీతోపాటు పోలీసుశాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన హెచ్‌జే దొర మరణం పట్ల తెలంగాణ తొలి సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. పోలీస్ శాఖలో అనేక సంస్కరణలకు ఆయన ఆద్యుడని కొనియాడారు. ఈ మేరకు శుక్రవారం సంతాప సందేశాన్ని విడుదల చేశారు.

# మార్చిలోనే మండుతోంది

కచ్ ప్రాంతాలలో చాలా చోట్ల, గుజరా త్‌లో కొన్ని చోట్ల వేడి గాల్పులు నెలకొన్నాయి. అటు విదర్భలోనూ ఇదే పరిస్థితి నెలకొన్నట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల ప్రారంభంలో విదర్భలో వేడి తరంగ పరిస్థి తులు నమోదైనప్పటికీ, బుధవారం నాటికి దేశంలోని పశ్చిమ ప్రాంతాలలో మొదటిసారి అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు గుర్తిం చింది. వాతావరణ మార్పుల వల్ల శీతాకాలం – వేసవి మధ్య వ్యవధి యేటా కుంచిం చుకుపోతున్నట్లు, దీని పర్యావసానమే వేసవి త్వరగా ఆగమిస్తున్నట్లు నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాజస్థాన్ మీదుగా వీచే యాంటీ సైక్లోన్ వేడి గాలులను గుజరాత్ వైపుకు తీసుకువెళుతోంది. దీని వలన ఈ ప్రాంతంపై గాలి తగ్గిపోతుందని స్కైమెట్ వెదర్‌లో క్లైమాట్ అండ్ మెటీరియాలజీ వైస్ ప్రెసిడెంట్ మహేష్ పలావత్ అన్నారు. ఇది యేటా పునరావృతమవుతున్నట్లు ఆయన తెలిపారు. మరోషాకింగ్ విషయం ఏమంటే.. వసంత కాలం కనుమరుగవుతుంది. శీతాకా లం నుంచి వేసవికి మార్పు చాలా త్వరగా జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవలి సంవత్సరాల్లో ఈ ధోరణి అధికంగా కనిపిస్తుం దని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుతం గుజరాత్, పశ్చిమ రాజస్థాన్, విదర్భ ప్రాంతా లలో చాలా చోట్ల, మధ్యప్రదేశ్, మరాఠ్వాడ ప్రాంతాలలో కొన్ని చోట్ల, ఛత్తీస్‌గఢ్, ఒడిశా ప్రాంతాలలో కొన్ని చోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు 38 నుంచి 42 డిగ్రీల సెంటిగ్రేట్ పరిధిలో ఉన్నాయి. ఢిల్లీలో గరిష్ట ఉష్ణోగ్రతలు 35 నుంచి 38సెంటిగ్రేట్ మధ్య ఉన్నాయి. హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, పశ్చిమ రాజస్థాన్, తూర్పు రాజస్థాన్, పంజాబ్, గుజరాత్, సౌరాష్ట్ర, కచ్‌లలో చాలా చోట్ల పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5.1 డిగ్రీలకుపైగా ఉన్నాయి. ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కింలలో చాలా చోట్ల, మధ్య మహారాష్ట్ర, తీర కర్ణాటకలో కొన్ని చోట్ల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3.1 నుంచి 5.0 డిగ్రీల సెంటిగ్రేట్ వరకు గణనీయంగా ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. మార్చిలో ఇటువంటి వేడిగాలులు సాధారణమేనని, దీనిని ముందుగానే అంచనా వేశామని IMD డైరెక్టర్ జనరల్ ఎం మోహపాత్ర అన్నారు.గుజరాత్‌లో వేడిగాలులు, తీవ్రమైన వేడిగాలులు కొనసాగే అవకాశం ఉంది. అరుణాచల్ ప్రదేశ్‌లో మార్చి 12 నుంచి14 తేదీలలో, అస్సాం, మేఘాలయలో మార్చి 13 నుంచి 15 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇక మైదాన ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరినప్పుడు, పగటి ఉష్ణోగ్రత సాధారణం కంటే 4.5 డిగ్రీలు అధికంగా ఉంటే వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. వేసవి త్వరగా ప్రారంభం కావడం వల్ల దేశ వ్యాప్తంగా విద్యుత్ మౌలిక సదుపాయాలపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ ఏడాది 2024 కంటే తీవ్రంగా ఎండలు ఉండే అవకాశం ఉంది. కేవలం భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకావం ఉందని, దీంతో విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత్ చమురు, గ్యాస్ అవసరాలలో 85 శాతం విదేశీ సరఫరాదారులపై ఆధారపడి ఉంది. ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఇంధన దిగుమతులు దెబ్బతినడంతో ప్రస్తుత గ్యాస్ అవసరంలో 25 శాతం కొరత ఏర్పడినట్లు పెట్రోలియం, గ్యాస్ మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు తెలిపారు.

# కొత్త పార్టీ పేరును ప్రకటించిన శశికళ

**చెన్నై:** తమిళనాడు దివంగత మాజీ సీఎం జయలలిత సన్నిహితురాలు, అన్నాడీఎంకే మాజీ జనరల్ సెక్రటరీ వీకే శశికళ కొత్త పార్టీని స్థాపించారు. ఆ పార్టీకి ఆల్ ఇండియా పురచ్చి తలైవార్ మక్కల్ మున్నేత్ర కజగం అని నామకరణం చేశారు. ఏఐపీటీఎంఎంకే పేరును ఇవాళ ఆమె వెల్లడించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 24వ తేదీన రామనాథపురం జిల్లాలోని కాముతి లో జరిగిన సమావేశంలో పార్టీ జెండాను శశికళ ఆవిష్కరించిన విషయం తెలిసిందే. కొబ్బరిచెట్ల ఫార్మ్‌ను పార్టీ బొమ్మగా ప్రకటించారు. ప్రస్తుతం శశికళ వయసు 71 ఏళ్లు. త్వరలో తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. తమ పార్టీ సింబల్ ఐక్యతకు సంకేతం అని ఆమె అన్నారు. తమ పార్టీ ఓ ఉమ్మడి కుటుంబం తరహాలో పని చేస్తుందన్నారు. తమిళనాడు, పుదుచ్చేరిలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు పోటీచేయనున్నట్లు ఆమె చెప్పారు. మన నాయకుడు ఎంజీ రామచంద్రన్ ఎదుర్కొన్న దశలోనే తానూ ఉన్నానని అన్నారు.






# "విష"పు గాలి.. బతుకులు దుర్భరం



- డంపింగ్ యార్డ్‌తో ప్రజల గోస..
- అనారోగ్య పాలవుతున్న ఐదు గ్రామాల ప్రజలు..
- దట్టమైన పొగతో ప్రజలు ఉక్కిరి.. బిక్కిరి...
- కలుషితమైతున్న ఉదయ సముద్రం త్రాగునీరు..
- తక్షణమే డంపింగ్ యార్డ్ ని తొలగించాలని గ్రామాల ప్రజల అర్థనాదాలు..

**నల్లగొండ బ్యూరో, మార్చి 13 (వార్తా వేదిక సూర్య)**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందనపల్లి గ్రామ శివారులో ఏర్పాటుచేసిన చెత్త డంపింగ్ యార్డ్ తో దుర్గంధ వాసన భరించలేక ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారు. ప్రతిరోజు నల్లగొండ మున్సిపాలిటీ లోని 48 డివిజన్ల నుంచి సుమారు 130 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను ఈ డంపింగ్ యార్డులో వేస్తున్నారని. తరలించిన చెత్తను ఉదయం, సాయంత్రం తగల బెట్టడంతో నల్లగొండ మండలంలోని ఖాజీరామారం, శేషమ్మగూడెం, చందనపల్లి పెద్ద సూరారం, చిన్న సూరారం, అల్లిగూడెం, పజ్జూరు, గ్రామాల ప్రజలు ఈ కాలుష్యం బారిన పడుతున్నారని. మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. చెత్తా చేదారంతో పాటు కుళ్ళిన కళేబరాలు ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డ్ లో పడ వేయడంతో భరించలేని దుర్గంధ వాసన తో ఖాజీ రామారం గ్రామ ప్రజలతో పాటు, పలు గ్రామాల ప్రజలు డెంగి, మలేరియా, శ్వాస కోశ వ్యాధులతో బాధపడుతున్నారు. చందనపల్లి గ్రామం గత 20 సంవత్సరాల క్రితం ఉదయం సముద్రం ప్రాజెక్టు కింద ముంపు గురై తాటికల్, సురారం రోడ్లో పక్కన ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించడం జరిగింది. ప్రజలు ఇక్కడ ఇల్లు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్న తరుణంలో చందనపల్లి గ్రామ శివారు ఉదయ సముద్రం పక్కన చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడంతో అప్పటినుంచి ఇప్పటివరకు గత 20 సంవత్సరాలుగా చెత్త డంపింగ్ యార్డ్ దుర్గంధ వాసను భరిస్తున్నామని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రతినిత్యం నల్లగొండ నుండి దాదాపు 60 నుంచి 70 ట్రాక్టర్లు చెత్తను తరలించడం జరుగుతుంది. చెత్తతోపాటు కుళ్ళిన కళేబరాలు కూడా రావడంతో కుక్కలు మాంసపు కసి తో వీర విహారం చేస్తూ పక్కనే ఉన్న 565 రహదారి పై వెళ్తున్న వాహనదారుల, పాదచారుల పై దాడులు చేస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాల క్రితం చందన పల్లి గ్రామానికి చెందిన దాసరి ముత్తమ్మ అనే మహిళా రైతు తమ వ్యవసాయ పొలం వద్దకు వెళు తున్న క్రమంలో చెత్త డంపింగ్ యార్డ్ వద్ద కుళ్ళిన మాంసపు కళేబరాల కసి తో కుక్కలు ఆమె పైన దాడి చేసి గాయపరచడం కూడా జరిగింది. ఈ నేపథ్యంలో ఆ మహిళ రైతు కొన్ని రోజుల తర్వాత రేబిస్ వ్యాధితో బాధపడుతూ మృతిచెందిన సంఘటన చోటుచేసుకుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నల్లగొండ నుంచి టాక్టర్ల ద్వారా తెచ్చిన చెత్తను అక్కడున్న సిబ్బంది సాయంత్రం సమయంలో తగలబెట్టడంతో ఆ చుట్టుపట్టు ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్మడంతో పక్కనే ఉన్న రహదారి పై వెళ్తున్న వాహనదారులకు పాదచారులకు రోడ్డు కనపడక ఉదయ సముద్రం కాలువలు పడి మృతి చెందిన సంఘటనలు కూడా చాలా చోటు చేసుకున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈ దట్టమైన పొగ చుట్టుపక్కల ఉన్న ఐదు గ్రామాలలో చేరి గాలి ఆడక ప్రజలు ఉక్రిబిక్కిరి శ్వాస కోసం వ్యాధులతో బాధపడుతు న్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ డంపింగ్ యార్డ్ నుండి విపరీతమైన దుర్గంధ వాహనతో పాటు దోమలు సైనవిహారం చేస్తూ గ్రామాలకు చేరి ప్రజల పై దాడి చేయడంతో డెంగీ, మలేరి యా తదితర వ్యాధులతో అనారోగ్య పాలవుతున్నామని పేర్కొంటున్నారు. అదేవిధంగా ఈ చెత్త డంపింగ్‌లో ఉన్న మాంసం కళేబరాలను కుక్కలు పక్కనే ఉన్న ఉదయ సముద్రం తాగునీటి ప్రాజెక్టులో పడి వేయడంతో పాటు గాలికి చెత్తాచెదారం ఆ నీటిలో చేరి ఆ నీరంతా కలుషితమ వుతుందని. ఈ ఉదయ సముద్రం త్రాగునీరు నుంచి దాదాపు 660 గ్రామాలకు సరఫరా అవు తుంది ఈ నీటిని ప్రజలు తాగడంతో పలు రోగాల పాలవుతున్నారని వారు వెల్లడించారు. ఈ చెత్త డంపింగ్ యార్డ్ తో తాము అనారోగ్య పాలవుతున్నామని దీనిని ఇక్కడి నుంచి తొలగించాలని చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులను, అధికారులను విన్నవించుకున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు వాపోతున్నారు. ఎన్నికల సమయంలో పలు రాజకీయ పార్టీల నాయకులు తమను గెలిపిస్తే ఇక్కడ నుండి చెత్త డంపింగ్ యార్డ్ ను తొలగిస్తామని చెప్పి గెలవగానే ఇచ్చిన హామీని మర్చిపోతున్నారని ప్రభుత్వాలు అధికారులు మారుతున్నారు తప్ప ఇక్కడ ఉన్న డంపింగ్ యార్డ్ ను మాత్రం తొలగించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ప్రజల ఆవాసాల సమీపంలో ఉన్న ఈ చెత్త డంపింగ్ యార్డ్ ను తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

### గ్రామాలకు దూరంగా ఆధునీకరణతో చెత్త డంపింగ్ యార్డ్ నూతనంగా ఏర్పాటు చేయాలి

**సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య**



చందనపల్లిలో ఏర్పాటు చేసిన చెత్త డంపింగ్ యార్డ్‌ను నగరానికి దూరంగా మార్చాలి. డంపింగ్ యార్డ్ ఉదయ సముద్రం మంచినీటి చెరువుకు పక్కన ఉండడంతో నీరు కలుషితం అవుతున్నది. 565 జాతీయ రహదారి పొగ మంచు కమ్ముకొని ప్రమాదాలు జరిగే అవకాశాలు న్నవి. చనిపోయిన జంతు కళేబరాలు వేయడం ద్వారా దుర్గంధం వ్యాపించి అక్కడి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు గ్రామాలకు దూరంగా ఆధునీకరణతో డంపింగ్ యార్డ్ నూతనంగా ఏర్పాటు చేయాలి ప్రభుత్వం సకాలంలో చర్యలు చేపట్టని యెడల ఆందోళన సిపిఎం ఆధ్వర్యంలో చేపడతామని హెచ్చరిస్తున్నాం.

### ప్రాణాలు తీస్తున్న చెత్త డంపింగ్: దాసరి సుదర్శన్..



చందనపల్లి గ్రామ శివారులో ఏర్పాటుచేసిన చెత్త డంపింగ్ లో కుళ్ళిన మాంసపు కళేబరాలు పడి వేయడంతో కుక్కలు సైన్య విహారం చేస్తూ మాంసపు కసితో వ్యవసాయ భూమి వద్దకు వెళ్తన్న మా అమ్మను కుక్కలు దాడి చేయడంతో రెబీస్ వ్యాధితో మృతిచెందని దాసరి సుదర్శన్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతున్న చెత్త డంపింగ్ యార్డ్ ను తక్షణమే తొలగించాలని కోరారు.

### దట్టమైన పొగతో శ్వాస కోస వ్యాధులతో బాధపడుతున్నాం

**సామాజిక కార్యకర్త సురిగి రమేష్ గౌడ్**



డంపింగ్ యార్డ్ లో చెత్తకు మున్సిపల్ సిబ్బంది నిప్పు అంటించడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడి దట్టమైన పొగ ఏర్పడి చుట్టుపక్కల ప్రాంతాలకు ఎగబాకి ఊపిరి ఊపిరి ఆడక శ్వాసకోస వ్యాధితో బాధపడుతున్నామని సామాజిక కార్యకర్త సురిగి రమేష్ గౌడ్ తెలిపారు. వెంటనే డంపింగ్ యార్డ్ ను జన సంచారం లేని ప్రాంతాలకు తరలించాలని కోరారు.

### చెత్త డంపింగ్ యార్డ్ ను తక్షణమే తొలగించాలి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి..**



ప్రజలను అనారోగ్య పాలు చేస్తున్న చెత్త డంపింగ్ యార్డ్ ను తక్షణమే తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, నల్లగొండ నియోజకవర్గ ఇన్చార్జ్ పబ్బు వీరస్వామి డిమాండ్ చేశారు. చందనపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన చెత్త డంపింగ్ ద్వారా చుట్టూ పక్క గ్రామాల ప్రజలు దుర్గంధ వాసనను, దోమల దాడిని భరించలేక పోతున్నారని. అదేవిధంగా పక్కనే ఉన్న ఉదయ సముద్రం తాగునీరు కలుషితమై ప్రజలు అనారోగ్య పాలవుతున్నారన్నారు. డంపింగ్ ద్వారా వచ్చిన పొగతో పక్కనే ఉన్న 565 రహదారి కనపడక వాహనదారులు పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారని వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి డంపింగ్ యార్డ్ ను తొలగించాలని డిమాండ్ చేశారు.

### చెత్త డంపింగ్ యార్డ్‌ను వెంటనే తరలించాలి

**పాలడుగు నాగార్జున సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**



చందన పల్లి చెత్త డంపింగ్ యార్డు సమీప గ్రామాల ప్రజలకు శాపంగా మారింది. ఉదయం, సాయంత్రం చెత్త కు నిప్పు పెట్టడం తో వెలువడుతున్న పొగ సమీప గ్రామాలను కమ్మేస్తుంది. దీంతో ప్రజలు ఉపిరి తీసుకోలేక పోతున్నారు. వెంటనే చెత్త డంపింగ్ యార్డ్ ను సమీప గ్రామాలకు దూరంగా తరలించాలి. లేని యడల ఉద్యమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## ఐఎన్‌టియుసి సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**దేవరకొండ మార్చి 13 (వార్త వేదిక సూర్య):**

దేవరకొండ నియోజకవర్గంలో ఏప్రిల్ నెల 04వ తేదీన జరగనున్న ఐ ఎన్ టి యు సి కార్మిక సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఐ ఎన్ టి యు సి ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ కార్మిక వర్గానికి అండగా నిలుస్తుందని తెలిపారు ఈ సదస్సులో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అమలవుతున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం ప్రభుత్వం నిర్వీర్యం చేయనీయకుండా నిరంతరం కొనసాగించడం, అలాగే పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని విస్తరించి అమలు చేయాలని డిమాండ్ చేయడం, కార్మికుల సంక్షేమానికి సంబంధించిన వివిధ సమస్యలు, హక్కులు, సంక్షేమ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించనున్నట్లు తెలిపారు. కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు, వారికి భద్రత మరియు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ఐ ఎన్ టి యు సి ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. దేవరకొండ నియోజకవర్గంలోని కార్మికులు, యువకులు, కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న, నియోజకవర్గ అధ్యక్షులు పొట్టేపాక మురళీకృష్ణ,జిల్లా వైస్ ప్రెసిడెంట్ మేకల రాజేందర్ రెడ్డి ,జిల్లా ఐ ఎన్ టి యు సి 327 జిల్లా కార్యదర్శి ఎం డి నిరంజన్ ,ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి నారోజు సైదాచారి, పీఏ పల్లి మండలం ఎస్.కె అక్బర్, ఇలియా స్ ,అంకూరు శేఖర్, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు మరియు ఇతర ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన మొల్లమాంబ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాకవయిత్రి మొల్లమాంబ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆమె సాహిత్య సేవలు, తెలుగు భాషకు చేసిన కృషి చిరస్మరణీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.**

-నల్గొండ టౌన్ మార్చి 13 (వార్త వేదిక సూర్య)

## నల్గొండ జిల్లాలో ఘనంగా 'ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్' ఆవిర్భావ వేడుకలు

**శతాబ్ది వసంతంలోకి అడుగుపెట్టిన బాబాసాహెబ్ సామాజిక విప్లవ సైన్యం**

**కొండమల్లేపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద నీలి జెండాను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు బిక్షపతి**



**దేవరకొండ మార్చి 13 (వార్త వేదిక సూర్య):**

భారత రాజ్యాంగ నిర్మాత, నవభారత నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్వయంగా స్థాపించిన ప్రతిష్టాత్మక సామాజిక విప్లవ సైన్యం 'ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్' (ఏ ఐ యస్ య స్ డి ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం నల్గొండ జిల్లాలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సమత సైనిక్ దళ్ నల్గొండ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు భిక్షపతి దళం యొక్క నీలి జెండాను ఆవిష్కరించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు భిక్షపతి



మాట్లాడుతూ, 1927 మార్చి 13న బాబాసాహెబ్ అంబేద్కర్ అణగారిన వర్గాల ఆత్మగౌరవ రక్షణ కోసం, దేశంలో సామాజిక సమానత్వం సాధించడం కోసం ఈ క్రమశిక్షణతో కూడిన దళాన్ని ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. అంటరానితనం, కుల వివక్ష లేని సమసమాజ స్థాపనే లక్ష్యంగా అప్పట్లోనే అంబేద్కర్ యువతను ఒక తాటిపైకి తెచ్చారని ఆయన కొనియాడారు. నేటితో ఈ చారిత్రాత్మక సంస్థ విజయవంతంగా 99 ఏళ్లు పూర్తి చేసుకుని, 100వ సంవత్సరంలోకి (శతాబ్ది వసంతం) అడుగుపెడుతుండటం అణగారిన వర్గాల అందరికీ గర్వకారణమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అంబేద్కర్ రూపొందించిన ఈ దళం శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో, గ్రామాల్లో అంబేద్కర్ వాదులు, బహుజన మేధావులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఒక క్రమశిక్షణ కలిగిన సైనికుడిలా పని చేయాలని, రాజ్యాంగ విలువల రక్షణకు నడుం బిగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏకుల సురేష్, ఏ ఐ యస్ యస్ డి దేవరకొండ మాజీ అధ్యక్షులు అడెపు సతీష్, నియోజకవర్గ సభ్యులు గద్దల చంటి, చందంపేట అధ్యక్షులు సింగం హన్మంతు తమ గళాన్ని వినిపించారు. వీరితో పాటు ఏ ఐ ఎస్ ఎస్ డి సభ్యులు సతేరసాల ఏడుకొండల్, ఎనికా రేవంత్, చేపూరి అరుణ్, వెలుగు పవన్ కళ్యాణ్ మరియు పలువురు అంబేద్కర్ వాదులు, యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొని జై భీమ్ నినాదాలతో హోరెత్తించారు.

## అధిక ఫీజులు చెపుతూ.. అడ్మిషన్లు కొనసాగిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాల, కళాశాలల యజమాన్యాలను కట్టడి చేయాలి

**పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ బొల్లూగరి కిరణ్ కుమార్**



**నల్లగొండ బ్యూరో, మార్చి 13 (వార్తా వేదిక సూర్య )**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక పి డి ఎస్ యు జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ బొల్లూగరి కిరణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. 2025-2026 విద్యా సంవత్సరం ఇంకా ముగించక ముందే కనీసం విద్యార్థుల పరీక్షలు ఇంకా జరగకముందే అప్పుడే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల, కళాశాలల యజమాన్యాలు ఇంటి ఇంటింటికి తిరుగుతూ, ప్రతి స్కూల్ వద్దకు తిరుగుతూ మా స్కూల్ మంచిదంటే మా స్కూల్ మంచిదని, మా కాలేజ్ మంచిది అంటే మా కాలేజ్ మంచిది అని, కరపత్రాలతో పిఆర్ఓ లను పెట్టి మరియు తమ స్కూలు, కళాశాల సిబ్బందిని గ్రూపులు గ్రూపులుగా చేసి ప్రచార ఆర్భాటాలతో అడ్మిషన్స్ చేస్తున్నారు. వేల రూపాయల, లక్షల రూపాయల ఫీజులు చెప్పుతూ విద్యార్థుల తల్లిదండ్రులను అయోమయంలోకి నెట్టి తమ పని కానిచ్చేస్తున్నారు. ఒక్కొక్క కళాశాల, పాఠశాల స్టాఫ్ కు కనీసం 10 అడ్మిషన్ల టార్గెట్ ఇస్తున్నారు. అలా చేస్తేనే మీ పోస్ట్ ఉంటుందని లేకపోతే ఇంకొకరు వస్తారని బెదిరింపులకు గురి చేస్తూ అడ్మిషన్స్ కానిస్తున్నారు. ఇప్పటికే ఇబ్బడి ముబ్బడిగా, ఇష్టారాజ్యంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలకు, కళాశాలకు పర్మిషన్లు ఇచ్చినటువంటి విద్యాధికారులు వాటిని కట్టడి చేయడంలో, వాటిని నిలువరించడంలో పూర్తిగా విఫలమైనారు. ఒకపక్క ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నటువంటి అధిక ఫీజులను నియంత్రించలేని విద్యాధికారులు, మరోపక్క అక్రమ అడ్మిషన్లు కొనసాగిస్తున్నటువంటి పాఠశాల, కళాశాల యజమాన్యాలను కూడా నియంత్రించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వెంటనే విద్యాధికారులు స్పందించి అక్రమాలకు పాల్పడుతూ, అడ్మిషన్లు కొనసాగిస్తున్నటువంటి పాఠశాలల, కళాశాలల యజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ కళాశాలల, పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని చట్టపరంగా శిక్షించాలని విద్యాధికారులను కోరారు. లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో పోరాటం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బొల్లూగరి అనిల్ కుమార్, పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి వర్కటపు సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు బి .వినీత్, జిల్లా సహాయ కార్యదర్శి కన్నెబోయిన అంజిబాబు, జిల్లా కోశాధికారి సాయి, జిల్లా నాయకులు రవీందర్, విజయ్, గోపి, అజయ్, శివ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ మార్చ్‌కు పిలుపు..

**ఎంజి యూనివర్సిటీ బి ఆర్ ఎస్వీ అధ్యక్షుడు వాడపల్లి నవీన్ అరెస్టు**

**నల్లగొండ బ్యూరో, మార్చి 13 (వార్తా వేదిక సూర్య)**




నిరుద్యోగ సమస్యల పై నిరుద్యోగ మార్చ్ కు పిలుపుని చ్చిన నేపథ్యంలో నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీకి చెందిన బిఆర్ ఎస్వీ అధ్యక్షుడు వాడపల్లి నవీన్ ను పోలీసులు అరెస్టు చేశారు. తెల్లవారుజామున ఆయన నివాసం వద్దకు చేరుకున్న నార్కట్‌పల్లి పోలీసులు నవీన్‌ను అదుపులోకి తీసుకుని నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దిల్సుఖ్‌నగర్‌లో నిరుద్యోగుల సమస్యలపై భారీ ప్రదర్శన నిర్వహించేందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ అరెస్టు జరిగినట్లు తెలిసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, అసెంబ్లీలో రెండు లక్షల ఉద్యోగాలను ప్రకటించాలని నవీన్ డిమాండ్ చేశారు. నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఆయన పిలుపుని చ్చారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, అసెంబ్లీలో రెండు లక్షల ఉద్యోగాలను ప్రకటించాలని నవీన్ డిమాండ్ చేశారు. నిరుద్యోగుల సమస్యల పై ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విద్యార్థి, నిరుద్యోగ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## అన్ని దానల కన్నా అన్నదానం గొప్పది

**లైన్స్ క్లబ్ ఆఫ్ శక్తి న్యూ వాయిస్ జోన్ పర్సన్ డాక్టర్ ఝాన్సీ రాణి**



**నల్లగొండ బ్యూరో, మార్చి 13 (వార్తా వేదిక సూర్య)**

అన్ని దాన ల కన్నా అన్నదానం గొప్పదని లైన్స్ క్లబ్ ఆఫ్ శక్తి న్యూ వాయిస్ జోన్ పర్సన్ డాక్టర్ ఝాన్సీ రాణి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ కు చెందిన సంతోషమ్మ 100 వ జయంతి సందర్భంగా మదర్ తెరిసా హోమ్ లో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం లో పాల్గొని ఆమె మాట్లాడుతూ.. మానసిక వికలాంగులు, వృద్ధులకు మదర్ తెరిసా సంస్థ చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని అన్నారు. తమ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, ఇంకా గ్రామీణ ప్రాంతాలలోసేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. సంతోషమ్మ కుమార్తె ఇందిరా వినాయకరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి లయన్స్ క్లూ ఆఫ్ మానస గ్లోబల్ క్లబ్ ప్రెసిడెంట్, మాజీ టీఎన్జీవో అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, మంగ్తా నాయక్, లయన్స్ క్లబ్ ఆఫ్ శక్తి న్యూ వాయిస్ సభ్యులు మాధవి, సుజాత, పద్మ క్రాంతి, సిస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సంపుటి : 1, సంచిక : 287 వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి శనివారం, మార్చి 14, 2026



## బిఆర్ఎస్ మాజీ వార్డ్ సభ్యులు వడ్డేపల్లి వెంకట్ రెడ్డిని పరామర్శించిన రామావత్ రవీంద్ర కుమార్, కేతావత్ భీల్యానాయక్, నేనావత్ కిషన్ నాయక్

దేవరకొండ మార్చి 13 (వార్త వేదిక సూర్య):

దేవరకొండ మండలం లోని ముదిగొండ గ్రామానికి చెందిన బి .ఆర్.ఎస్ మాజీ వార్డ్ సభ్యులు వడ్డేపల్లి వెంకట్ రెడ్డి కంటి ఆపరేషన్ చేయించుకోగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన మాజీ శాసన సభ్యులు. జిల్లా పార్టీ అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్, రాష్ట్ర నాయకులూ కేతావత్ భీల్యానాయక్, నేనావత్ కిషన్ నాయక్ ఈ కార్యక్రమం లో వడ్డేపల్లి జహింద్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మరుపాకల శ్రీను, వార్డ్ మెంబెర్ సాయిలు, అల్వాల్ రెడ్డి, వడ్త్యా బాలు, మోహన్ కృష్ణ, నేనావత్ జైపాల్, నాగార్జుననాయక్, కొర్ర చందు తదితరులు ఉన్నారు.

## రూ.7000 కోట్లు వెంటనే విడుదల చేయాలి



నల్లగొండ బ్యూరో, మార్చి 13 (వార్తా వేదిక సూర్య )

బిసి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి బి సి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో ఫీజు పోరు దీక్ష పోస్టర్ ను ఆవిష్కరించారు. బి సి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మధు యాదవ్,మహాత్మా గాంధీ యూనివర్సిటీ అధ్యక్షుడు కరుణాకర్ మాట్లాడుతూ.. రూ.7000 కోట్ల కు పైగా పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లు, ఫీజు రియాంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ నెల 15 న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే దీక్షను విజయవంతం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

## ఘనంగా స్వాపరిపాలన పాలన దినోత్సవ వేడుకలు

దేవరకొండ మార్చి 13 (వార్త వేదిక సూర్య ):



నల్గొండ జిల్లా పెద్ద అడిచర్లపల్లి మండ లం దుగ్యాల గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో స్వాపరిపాలన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భీష్మచారి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ వారి ఆనందానికి అవధులు లేవని బాల్యం నుండే విద్యాబుద్ధులు నేర్చుకొని సమాజానికి ఏ విధంగా తీర్చిదిద్దాలను బోధించడంతోపాటు పరిజ్ఞానాన్ని జ్ఞానం పెరుగుతుందని,ఇలాంటి కార్యక్రమాలు జరపడం ద్వారా విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం మెరుగుబడడంతోపాటు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లేందుకు దోహదపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కొంతం నర్సింగ్ రావు మరణం చాలా బాధాకరం

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

సికింద్రాబాద్ మార్చి 13(వార్త వేదిక సూర్య)

మోండా మార్కెట్ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ మామ ఆయనా కొంతం నర్సింగ్ రావు మరణం చాలా బాధాకరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె నివాసంలో వారి పార్థివదేహానికి ఘనంగా పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బండారు దత్తాత్రేయ, మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి వార్షిక పరీక్షలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్
- పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (144)అమలు
- పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ షాపులు మూసివేత



నల్లగొండ బ్యూరో, మార్చి 13 (వార్తా వేదిక సూర్య )

జిల్లాలో ఈ నెల 14 వ తేదీ నుండి వచ్చే నెల 16 వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. జిల్లాలో నిర్వహించబడుతున్న పదవ తరగతి పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. పరీక్షల నిర్వహణ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో గుంపులు గుంపులుగా చేరకుండా ఉండేందుకు జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలో ప్రజలు గుమిగూడరాదని, ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా పరీక్షల సమయంలో ఎలాంటి అక్రమ చర్యలు జరగకుండా ఉండేందుకు పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు మరియు ఫోటోకాపీ దుకాణాలను తాత్కాలికంగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా ప్రశ్నాపత్రాల లీకేజీ, కాపీయింగ్ వంటి అక్రమాలకు అవకాశం లేకుండా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.అలాగే పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో లౌడ్ స్పీకర్లు వినియోగించకుండా మూసివేయాలని సూచించారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తమ హాల్ టికెట్‌లో పేర్కొన్న సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఎస్పీ సూచించారు. పరీక్షా హాల్‌లోకి ప్రవేశించే సమయంలో ప్రధాన గేట్ వద్ద పోలీస్ సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తారని, అభ్యర్థులు వారికి సహకరించాలని కోరారు.అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్‌లు, పెన్ డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్‌లు, కాలిక్యులేటర్లు, వాలెట్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకువెళ్లేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, అవసరమైన చోట మొబైల్ పట్రోలింగ్ నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద తిరుగుతూ కనిపించినట్లయితే వెంటనే విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.పరీక్షల నిర్వహణ సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు కూడా చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. పరీక్షా సమయాల్లో పరీక్షా కేంద్రాల సమీపంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులను నియమించనున్నట్లు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకునేలా తల్లిదండ్రులు ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. అలాగే పరీక్షల నిర్వహణకు సంబంధించి ఎలాంటి అనుమానాస్పద చర్యలు గమనించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా మరియు విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## ఈరోజు నల్లగొండలో డీఎంహెచ్‌వో కార్యాలయంలో సుపరిండెంట్‌ని బిఆర్‌టియూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్ అండ్ ఆశాల సంఘం

నల్గొండ టౌన్ మార్చి 13 (వార్త వేదిక సూర్య):

నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు సింగం రేణుక లో ఆధ్వర్యంలో కలిసి ఆశాల సమస్యలను పరిష్కరించాలని విధులను బహిష్కరిస్తూ సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా దీ=ుఖ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్ గారు మాట్లాడుతూ ఆశా ల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, గత 2, 3 సంవత్సరాల లెప్రసీ పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ఎదీ డబ్బులు చెల్లించాలని, =ూచీజ టార్గెట్‌లు ఎత్తి వేయాలని, జాబ్ చార్ట్ లో ఉన్న పనులే చేయించాలని, ప్రతి నెల జీతం 1వ తారీఖున చెల్లించాలని, ఆశా లకు పనిభారం, మానసిక ఒత్తిడి తగ్గించాలని, ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా 18,500/- కు జీతం పెంచి జుూ× ఉ్రాఖీ అమలు పరచాలని, అర్హులైన వారిని=ూచీవీ గా తీసుకోవాలని, దీ=ుఖ అనుబంధ అంశాల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 14.03.2026 నుండి విధులను బహిష్కరిస్తూ సమ్మె నోటీసు ఐవీసూ గారు లేని కారణంగా సుపరిండెంట్ గారికి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుజాత, జ్యోతి, దుర్గ, పద్మ, ప్రమీల, సావిత్రి,ా.పద్మ,ా. విజయలక్ష్మి, దీ. జ్యోతి, వీ.స్వప్న, రేణుక, సైదమ్మ, మంజుల , చంద్రకళ, అనురాధ, విజయ, భారతి, మంగమ్మ, సంతోష, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.







## రంజాన్ మాసం సందర్భంగా చింతపల్లి మండలంలో దావత్-ఏ-ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ మార్చి 13 (వార్తా వేదిక సూర్య):

రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చింతపల్లి మండల కేంద్రంలో నేడు ఘనంగా నిర్వహించిన దావత్-ఏ-ఇఫ్తార్ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ ప్రార్థనల్లో పాల్గొని, రాష్ట్ర ప్రజలు శాంతి-సమృద్ధులతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం అనేది త్యాగం, సహనం, దాతృత్వం మరియు సోదరభావాన్ని పెంపొందించే పవిత్రమైన నెల అని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు పాటించే ఉపవాస దీక్ష సమాజానికి ఆత్మ నియంత్రణ, పరస్పర సహకారం వంటి విలువలను నేర్పుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాలను పంపిణీ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని, మైనారిటీ సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ భవానీ పవన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగభూషణం, మాజీ సర్పంచ్ ముచర్ల గిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.





## కొత్త పించన్లు మంజూరు చెయ్యాలి



గట్టుప్పల.మార్చి 13.వార్త వేదిక సూర్య:

పెన్షన్ రాక ఇబ్బంది పడుతున్న వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయాలని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఇడం కైలాసం ప్రభుత్వన్నీ కోరారు. మండల కేంద్రం లో పెన్షన్ రాక ఇబ్బంది పడుతున్న బాధితులను బిఆర్ఎస్ పార్టీ గట్టుప్పల మండల కన్వీనర్ ఇడం కైలాసం కలిసి వారితో మాట్లాడిన అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 2 సంవత్సరాలు దాటిన అర్హత ఉండి నేటి వరకు పెన్షన్ రాక గట్టుప్పల మండలం లో దాదాపు 300మంది ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మొన్నటి మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా పెన్షన్ రాని వారికి సొంతంగా పెన్షన్ ఇస్తానని తెలిపిన మీాూ రాజగోపాల్ రెడ్డి మండలంలో కూడా పెన్షన్ రాని వారికి ఇవ్వాలని కోరారు ప్రభుత్వం మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని ప్రభుత్వం వెంటనే కొత్త పింఛన్లు మంజూరు చేయాలని కోరారు.

## మొల్ల జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి



నల్లగొండ బ్యూరో, మార్చి 13 (వార్తా వేదిక సూర్య )

తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్ల (మొల్లమాంబ) జయంతి సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్లో మెల్ల జయంతి ఉత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం( టి ఆర్ కె ఎస్ ) నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నల్లగొండ నియోజకవర్గ ఇన్చార్జ్ నిమ్మనగోటి శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ.. 16 వ శతాబ్దంలో కృష్ణదేవరాయల కాలంలో, కుమ్మరి కులం లో పుట్టి కవయిత్రిగా మొల్ల గుర్తింపు పొందారని, సంస్కృత రామాయణాన్ని తేట తెలుగులో పద్యకావ్యంగా మలచి మనకందించిన తొలి కవయిత్రి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొల్ల జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి రమేష్, చిట్టిమల్ల దశరథ, నిదానం పల్లి వెంకటస్వామి, ఆమంచి వెంకటేశ్వర్లు, ఆమంచి శ్రీనివాస్, చేతరాజుపల్లి రాము, యువత విభాగం జిల్లా కన్వీనర్ ఏరుకొండ హరి, కట్టంగూరు మండల కన్వీనర్ నిమ్మనగోటి సత్తయ్య, బీసీ యువజన సంఘం అధ్యక్షుడు దొడుకు సత్యనారాయణ, ఆమంచి విజయ్ కుమార్, తిరుమల రాములు, కంభంపాటి నరసింహ, ఎర్ర సైదులు, సూర ఆంజనేయులు, ఊటుకూరి సాయి చరణ్, నిమ్మనగోటి జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డా.అంబేద్కర్ స్థాపించిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ 99 ఏళ్లు ఆవిర్భావ దినోత్సవం

### అంబేద్కర్ స్ఫూర్తిగా మరో సామాజిక ఉద్యమానికి శ్రీకారం చుడుతాం

### దేవరకొండ నియోజకవర్గం లో ఏఐఎస్ ఎస్ డి జెండావిష్కరణ కార్యక్రమం

### బుర్రి వెంకన్న జిల్లా రాములు

దేవరకొండ మార్చ్ 13 (వార్త వేదిక సూర్య):


నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లో 99వ ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దళిత రత్నం డాక్టర్ బుర్రి వెంకన్న పాల్గొని మాట్లాడుతూ నేటికీ ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ డాక్టర్ అంబేద్కర్ చేతుల మీదుగా స్థాపించబడి 99 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేవరకొండ ఆల్ ఇండియా సమత సైనిక్.దళ్. స్థానిక ఆఫీసు ముందు నియోజకవర్గ కన్వీనర్ జిల్లా రాములు జెండావిష్కరణ చేసి గౌరవ వందనం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దళితరత్న డాక్టర్ బుర్రి వెంకన్న పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ ఉద్యమంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ సంస్థ నాటి అంబేద్కర్ ఉద్యమంలో పాత్ర గురించి నేడు ఆ సంస్థ ఆవశ్యకత గురించి గుర్తు చేశారు. చరిత్ర తెలియని వారు చరిత్ర నిర్మించలేరు. అన్న సూక్తిని డాక్టర్ బాబాసాహెబ్ కాన్పూర్ లో 30జనవరి1944 నాడు మాట్లాడుతూ ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ సైనికుడు అంట తలను అరచేతిలో పెట్టుకొని యుద్ధం కోసం సిద్ధమైన వీర యోధుడు అని పేర్కొన్నాడు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక ఉద్యమాలు ప్రారంభించి సభలు సమావేశాలు నిర్వహిస్తున్న కాలంలో అగ్ర కులస్తులు ఈ సభలను సమావేశాలను జరగకుండా దాడి చేసేవారు అగ్రకులస్తుల దాడులను ఎదుర్కొనేందుకు సభలు సమావేశాలు సవ్యంగా జరిగేందుకు సమాజం పట్ల పూర్తి బాధ్యత కలిగిన బ్రిటిష్ ఇండియా ప్రభుత్వంలో సైనికులుగా పనిచేసి పదవి విరమణ చేసిన వారిని సమావేశపరిచి మన సమాజం కోసం మీరు కృషి చేయాలని 13 మార్చి 1927 నాడు వారితో సమతా సైనిక్ దళ్ (ూూణ) సంస్థను స్థాపించాడు ఆ తర్వాత మహద్ చెరువు పోరాటం లో 25 డిసెంబర్1927 మనుస్మృతి దహన కార్యక్రమంలో 3 మార్చి 1930 నాడు కాలారం టెంపుల్ ప్రవేశ ఉద్యమంలో నేను పుట్టడమైతే హిందువుగా పుట్టాను చావడం మటుకు హిందూ మతంలో చావనని ప్రకటించిన 13 అక్టోబర్ 1935 యోలా మహాసభ నిర్వహణ లోనూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు వెన్ను దన్నుగా ఉన్న సంస్థ ఆ తరువాత 30 జనవరి 1944 కాన్పూర్ లో సమతా సైనిక్ దళ్ రెండో సమావేశంలో సంఘానికి నియమావళి రచనా సంఘాన్ని ఏర్పాటు చేసి ఆ సమితి నియమావళి చిత్తుప్రతి కి తుదిమెరుగులుదిద్ది ( ూూణ) సమతా సైనిక్ దళ్ పేరును (ూ×ూూణ) ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్, గా బాబాసాహెబ్ అంబేద్కర్ మార్పు చేసిన ఈ సందర్భంలో బాబా సాహెబ్ మాట్లాడుతూ దళ్ సైనికుడు అంటే తలను అరిచేతిలో పెట్టుకొని యుద్ధంకోసం సిద్ధమైన వీర యోధుడు భారతదేశ సైనికులకు ఏమాత్రం తీసిపోని నైతిక విలువలు క్రమశిక్షణ శారీరక శిక్షణ మరియు మానసిక శిక్షలు కలిగిన సైనికుల వలె దృఢంగా ఉండాలని శిక్షణను ఇచ్చాడు. అంత గొప్ప సంస్థలు పనిచేయడం మనం అదృష్టంగా భావించాలని ఆయన గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ నియోజకవర్గ కన్వీనర్ వస్కుల రాజ్ కుమార్ . నియోజకవర్గ న్యాయ సలహాదారు నక్క వెంకటేష్. అడ్వకేట్. జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి శోభారాణి చిన్న అడిచర్ల పల్లి సర్పంచ్ పందుల వెంకటయ్య కూర దేవేందర్ వస్తువుల కృష్ణ గిరి. జిల్లా నాయకులు వరాల పెద రామచంద్రం. నియోజకవర్గ కార్యదర్శిలు. ఖండేల వెంకన్న అన్యపాక సంజీవ కొండమల్లేపల్లి కన్వీనర్ మేదరి ప్రసాద్ పీఏ పల్లి వైస్ ప్రెసిడెంట్ చేపూరి లక్ష్మయ్య. చంటి. తదితర దళ్ సభ్యులు పాల్గొన్నారు.













# ప్రతి నిర్ణయం ప్రజల ప్రయోజనం కోసం
# ప్రతి అడుగు దేవరకొండ అభివృద్ధి కోసం

**నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ మార్చి 13 (వార్త వేదిక సూర్య):** చందంపేట మండలంలోని మూర్పునూతల, బండమీది తండాలో ఎం జి ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ మూర్పునంతల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. చందంపేట మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో 85.50 లక్షల రూపాయల వ్యయంతో పీఎం శ్రీస్కీం స్కీమ్స్ నిర్మించిన అదనపు తరగతి గదులు మరియు సైన్స్ ప్రయోగశాల ఙ మరమ్మత్తుల పనులకు ప్రారంభించడం చేయడం జరిగింది. మానవత్ తండాలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం గ్రామ మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. గ్రామ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని అన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు ఉండేలా సీసీ రోడ్లు నిర్మించడం ద్వారా గ్రామాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. అలాగే గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ భవనం ద్వారా ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, మానవత్ తండాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచేందుకు తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కుల,మత,పేద, ధనిక భేదాలు లేని సమానత్వ భావన చిన్ననాటి నుంచే పిల్లల్లో పెంపొందాలన్న లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఒక్కోటి రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నాం. ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేద ప్రజల సొంత కలలను నెరవేరుస్తునందుకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారులు ప్రజా ప్రభుత్వం పై చూపిస్తున్న ఆదరణకు కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడిగా చాలా గర్వ పడుతున్నాను అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన దగ్గర నుంచి నేటి వరకు సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు



ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక పథకాలు పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా ప్రజా పాలన అందిస్తుంది అని అన్నారు. మహిళా ఉన్నతే తెలంగాణ ప్రగతి అనే నినాదంతో ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తున్నది. మహిళల ఆర్థిక సాధికారత, సంక్షేమం, సామాజిక చేయూత, భద్రత, ఉపాధి అవకాశాలు, నైపుణ్య శిక్షణ, ఆరోగ్య పరిరక్షణ కల్పిస్తూ అతివలకు అడుగడుగునా అండగా నిలుస్తున్నది. భవిష్యత్తు తెలంగాణకు బలమైన మానవ వనరులే పునాది. అందుకే ఉచిత విద్య, ఉచిత వైద్యం. ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, అధికరులు, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ పోలీస్ అకాడమీలో మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 13 (వార్త వేదిక సూర్య) :** హైదరాబాద్‌లోని తెలంగాణ పోలీస్ అకాడమీలో మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని శుక్రవారం క్యాన్సర్ పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సహకారంతో అకాడమీ వైద్య కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని అకాడమీ వైద్య అధికారి డాక్టర్ రమాదేవి మరియు గ్రేస్ ఫౌండేషన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళల్లో క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం, నివారణ చర్యలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా మహిళల్లో పెరుగుతున్న రొమ్ము క్యాన్సర్ మరియు గర్భాశయ ముఖ క్యాన్సర్ కేసులను దృష్టిలో ఉంచుకొని అర్హులైన మహిళలకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో మహిళా పోలీస్ అధికారులు, మహిళా హోం గార్డులు, అకాడమీ అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులైన మహిళలు పాల్గొన్నారు. వివాహిత మహిళల్లో 25 నుంచి 65 సంవత్సరాల వయస్సు గల వారికి పాప్ స్మియర్ పరీక్షలు, 40 నుంచి 65 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలకు మామోగ్రఫీ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 100 మంది మహిళలు ఈ శిబిరంలో పాల్గొన్నారు. అందులో 40 మంది మామోగ్రఫీ పరీక్ష చేయించుకోగా, 66 మంది పాప్ స్మియర్ పరీక్షలు చేయించుకున్నారు. అకాడమీ ప్రాంగణంలోనే ఈ ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం వల్ల మహిళలకు పరీక్షలు సులభంగా అందుబాటులోకి వచ్చాయని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ అకాడమీ యాజమాన్యానికి మరియు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ఐపీఎస్, అకాడమీ ఉప డైరెక్టర్లు కె.ఆర్.కె. ప్రసాద్, మధుకరస్వామి, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ప్రతినిధులు మరియు అకాడమీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.







## పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాటు పూర్తి



**మోత్కూరు, మార్చి 13 (వార్త వేదిక సూర్య):** పదవ తరగతి పరీక్షలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సేక్రెట్ హార్ట్ హైస్కూల్ దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓ టి సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 3 పరీక్ష కేంద్రాలలో 504 మంది విద్యార్థులు వ్రాస్తున్నారని చెప్పారు. సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ 248 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 201 దాచారం జడ్.పి.హెచ్.ఎస్ లో 55 మంది పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి నుండి జరిగే ఈ 3 పరీక్ష కేంద్రాలలో పరీక్షలను అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సత్యనారాయణ తెలిపారు.

## పీజీ, పీహెచ్‌డీ విద్యార్థుల స్టైపెండ్ పెంపు దీక్షకు టీఎస్ఎస్ఓ సంఘీభావం

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 13 ( వార్త వేదిక సూర్య ) :** రాజేంద్రనగర్ లో పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు స్టైపెండ్ పెంపు కోసం చేపట్టిన దీక్షకు తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీ ఎస్ ఎస్ ఓ) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్ సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా




ఆయన మాట్లాడుతూ పరిశోధన చేస్తున్న విద్యార్థులు ప్రస్తుత పరిస్థితుల్లో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలిపారు. పెరుగుతున్న ఖర్చుల కారణంగా విద్యార్థులు తమ చదువులు మరియు పరిశోధన కొనసాగించడంలో కష్టాలు పడుతున్నారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు మరియు పరిశోధ నాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు అందిస్తున్న స్టైపెండ్‌ను గణనీయంగా పెంచాలని కోరారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఆర్థిక భారం లేకుండా తమ విద్యను, పరిశోధనను కొనసాగించేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవా లని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తక్షణమే నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ తరపున డిమాండ్ చేశారు.

## హైదర్‌గూడ బస్తీల్లో డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలి

**అధికారుల నిర్లక్ష్యంపై బీజేపీ నేత ఙ**
**నారగూడెం మల్లారెడ్డి ఆగ్రహం**
**బస్తీల్లో పాదయాత్ర.. ప్రజా సమస్యల పరిశీలన**

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 13 ( వార్త వేదిక సూర్య) :** హైదర్‌గూడ గ్రామ పరిధిలోని స్థానిక బస్తీల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించి, ప్రజల ఇబ్బందులను తొలగించాలని బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక బస్తీ ప్రజల పిలుపు మేరకు శుక్రవారం ఆయన బస్తీల్లో పర్యటించి, డ్రైనేజీ వ్యవస్థను, పగిలిపోయిన మ్యాన్ హోల్ కవర్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శ్రీ ప్రణవ భక్త సమాజం ఆంజనేయ స్వామి దేవాలయం నుండి పబ్బతి బాలాంజనేయ స్వామి గుడి వరకు ఉన్న డ్రైనేజీ లైన్‌కు సరైన అవుట్ లెట్ చూపించకుండా ఓపెన్ నాలాకు కలపడంపై మల్లారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనివల్ల మురుగునీరు వెనక్కి తన్ని రావుల గండయ్య, రావుల కిష్టయ్య, సింగాపురం బజరంగ్ రెడ్డి, నవారు శ్రీపాల్ రెడ్డి, బంటు నర్సింగ్ రావు వంటి పలువురు స్థానికుల ఇళ్లలోకి చేరుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా తాత్కాలిక పనులతో





కాలయాపన చేస్తున్నారని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. బాదాం చెట్టు నుండి ఆక్సిస్ బ్యాంక్ ఏటీఎం వరకు ఉన్న మ్యాన్ హోల్ కవర్లు, క్యాచ్ పీట్లు పగిలిపోయి ఉండటంపై ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారి వెంబడి నడిచే పాఠశాల విద్యార్థులు, వయోవృద్ధులు వీటిలో పడిపోయే ప్రమాదం ఉంది. విపరీతమైన దుర్గంధం, దోమల బాధతో ప్రజలు నరకం చూస్తున్నారు అని ఆయన పేర్కొన్నారు. సమస్య తీవ్రతను గుర్తించిన మల్లారెడ్డి అక్కడికక్కడే వాటర్ వర్క్స్ మరియు ఇంజనీరింగ్ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. అధికారులు సమన్వయంతో పనిచేసి పగిలిన కవర్లను మార్చాలని, పైప్‌లైన్లలో పేరుకుపోయిన సిల్టును వెంటనే తొలగించాలని ఆదేశించారు. కొత్త పైప్‌లైన్ కోసం తక్షణమే టెండర్లు వేసి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన తర్వాతే రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో స్థానిక నాయకులు, కార్యకర్తలు సాబాధ విజయ్ కుమార్, కుక్కునూరి కిరణ్ చారి, కే.యశ్వంత్ రెడ్డి, జీ. అఖిలేష్, సింగాపురం భజరంగ్ రెడ్డి, బంటు నర్సింగ్ రావు, చెట్టిగారి రాజ్ కుమార్, కాకులారం రవీందర్, సింగాపురం శ్రీలత, సన్నీవెల్లి చిట్టి శివరత్నం, రావుల సుశీల, బండమీది నారాయణ, రావుల రాఘవేందర్, సనివెల్లి విఖేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నిరంతరం కృషి

**మోత్కూరు , మార్చి 13 (వార్త వేదిక సూర్య ):** వార్డులో అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమైందని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా లు అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 11వ వార్డులో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య, నీటి సమస్య, దోమలు ,నూతన మోరీలను ఏర్పాటు, సిసి రోడ్ల నిర్మాణం, వీధిలైట్లు, కోతులు బెడద నిర్వహించడానికి అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో మంజూరు చేస్తామన్నారు.






ఈ సందర్భంగా ఆ వార్డు కార్యాలయాన్ని కౌన్సిలర్ కారుపోతుల వెంకన్నతో కలిసి చైర్ పర్సన్ స్వప్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్, మేనేజర్ ప్రభాకర్, కౌన్సిలర్లు కారుపోతుల వెంకన్న గౌడ్,బీసు శ్రీకాంత్ గౌడ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అన్నెపు పద్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు అవిశెట్టి కిరణ్, బొల్లెపల్లి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు కన్నుమూత.. సిపిఐ నేతల నివాళి

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 13 (వార్త వేదిక సూర్య) :** రంగారెడ్డి జిల్లా సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కీ.శే. కొండిగారి రాములు కన్నుమూశారు. ఆయన శుక్రవారం ఉదయం ఇబ్రహీంపట్నంలోని తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. కొండిగారి రాములు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వాన్ని స్పందింపజేసిన ఘన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన మృతికి సిపిఐ పార్టీ నేతలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య, టి. రామకృష్ణ, తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, సిపిఐ పార్టీ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రాగిరి, గండిపేట్ మండల కార్యదర్శి శాతం మల్లేష్ తదితరులు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నేతలు ప్రార్థించారు.

## పీఎం కిసాన్ 22వ విడత నిధుల విడుదల

**రైతులకు అండగా కేంద్రం: నిరుడు శేఖర్ ముదిరాజ్**

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 13 (వార్త వేదిక సూర్య) :** దేశంలోని రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగా రెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడు నిరుడు శేఖర్ ముదిరాజ్ తెలిపారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రైతులకు అండగా నిలుస్తూ పీఎం కిసాన్



పథకం ద్వారా 22వ విడత నిధులను విడుదల చేయడం రైతులకు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు. పీఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి సంవత్సరం రైతులకు ఆర్థిక సహాయం అందిస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ పథకం వల్ల దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతు కుటుంబాలు లాభపడు తున్నాయని తెలిపారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో మాత్రం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని శేఖర్ ముదిరాజ్ విమర్శించారు. ఎన్నికల సమయంలో రైతులకు పెద్ద పెద్ద హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు. రైతులకు ఇవ్వాల్సిన సహాయం ఇప్పటికీ అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతుల ఆదాయం పెంచడం, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు రైతులకు ఎంతో మేలు చేస్తున్నాయని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుల సమస్యలను పరిష్కరించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిరుడు శేఖర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు..


## విద్యార్థుల స్టైఫండ్ విడుదల చేయాలి

**అగ్రికల్చర్ యూనివర్సిటీలో నిరసనకు మద్దతు తెలిపిన**
**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**




**మైలర్ దేవ్ పల్లి, 13 ( వార్త వేదిక సూర్య ) :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు అగ్రికల్చర్ యూనివర్సిటీలో విద్యార్థులు స్కాలర్ షిప్, స్టైఫండ్ కోసం నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపామని టిఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు సకాలంలో అందడం లేదని, స్టైఫండ్ కూడా విడుదల కాకపోవడంతో పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పరిశోధనలు చేస్తున్న విద్యార్థులు తమ విద్యను కొనసాగించడానికి స్టైఫండ్ ఎంతో అవసరమని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జానయ్యతో పాటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే స్పందించి విద్యార్థులకు రావలసిన సుమారు రూ.45 లక్షల స్టైఫండ్‌ను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మంత్రులు, అధికారులు తమ పిల్లలను ఒకలా చూసుకుంటూ, పేద మరియు బడుగు బలహీన వర్గాల విద్యార్థులను మరోలా చూస్తున్నారని ఆయన విమర్శించారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు.











# నూతన ప్రజాప్రతినిధులు గ్రామాలలో పర్యటించి, సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్
- ప్రజా ప్రతినిధులు, అధికారులందరు కలిసికట్టుగా పనిచేస్తే అభివృద్ధి సాధ్యమవుతుంది
- మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి
- ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**నల్లగొండ బ్యూరో, మార్చి 13 (వార్తా వేదిక సూర్య)**

నూతన ప్రజాప్రతినిధులు గ్రామాలలో పర్యటించి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడ లో నిర్వహించిన మిర్యాలగూడ నియోజకవర్గస్థాయి ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజులపాటు నిర్వహించవలసిన కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం రూపొందించి పది ప్రధాన అంశాలను తీసుకొని వాటి పై అవగాహనతో పాటు,సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా, ఇప్పటివరకు ప్రభుత్వం సాధించిన అభివృద్ధి పై ప్రజలకు తెలియజేసేందుకు చేపట్టడం జరిగిందని వెల్లడించారు. ఇందులో భాగంగా మార్చి 6 నుండి 15 వరకు అన్ని గ్రామాలు, పట్టణాలు, కార్యాలయాలలో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టేందుకు నిర్దేశించడం జరిగిందని, అంతేకాక అన్ని ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కారం చేపట్టినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు గ్రామాలలో పర్యటిస్తే సమస్యలు తెలుస్తాయని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీడీవోలు గ్రామ వారీగా ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాను రూపొందించి ఏప్రిల్ 2 న నిర్వహించనున్న గ్రామసభలలో వాటిని చదివి వినిపించాలని, అదేవిధంగా ప్రభుత్వం అమలుచేసే అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను గ్రామసభలలో,మున్సిపల్ పట్టణాలలో చర్చించాలన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల ను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని, ఎల్ -3 నుండి ఎల్- 1 కు వచ్చిన కొన్ని ఇండ్ల సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నామని , ఉగాది నాటికి సామూహిక ఇందిరమ్మ గృహప్రవేశాలను చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 14 నుండి జరిగే ఎస్ ఎస్ సి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామని ,జిల్లా వ్యాప్తంగా విద్యార్థులందరూ 10 వ తరగతి పరీక్షలలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారు. పశ్చిమాషియా యుద్ధ నేపథ్యంలో నెలకొన్న ఎల్పీజీ గ్యాస్ కొరతపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో డొమెస్టిక్ సిలిండర్ల కు ఎలాంటి కొరత లేదని, వాణిజ్యపరమైన సిలిండర్లకు మాత్రమే కొరత ఉందని అందువల్ల ప్రజలు అపోహలను నమ్మవద్దని, దళారీల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఎల్పిజి గ్యాస్ సరఫరా విషయమై గురువారమే ఎల్పిజి గ్యాస్ ఏజెన్సీలతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని, జిల్లాలో డొమెస్టిక్ ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లను అక్రమంగా కమర్షియల్ కు వాడిన 16 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ ఉద్దేశాలు, మార్గదర్శకత్వాన్ని నెరవేర్చే విధంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ప్రతి ఒక్కరూ పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధులు,అధికారులందరు కలిసికట్టుగా పనిచేసి మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు నిలపాలన్నారు. మిర్యాలగూడ వాణిజ్యపరంగా ముందున్నప్పటికీ అనేక మంది పేదవారు ఉన్నారని, వారికి విద్య ,వైద్యానికి పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ తో కోరారు. యూరియాకు సంబంధించి మండలాల వారీగా కాకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వారిగా తమకు కేటాయించాలని, వైటిపిఎస్ కు సంబంధించిన సిఎస్ఆర్ నిధులను అభివృద్ధి పనులకు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా నూతన ప్రజాప్రతినిధులు గ్రామాలు, మండలాలలో పర్యటించి సమస్యలు గుర్తించి పరిష్కరించాలని, అంతేకాక సమస్యల పరిష్కారానికి అవసరమయ్యే నిధుల అంచనాలను రూపొంది సమర్పించాలని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రజాభివృద్ధే అందరి లక్ష్యం కావాలని, నియోజకవర్గంలో తాగునీరు, విద్యుత్తు సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అందరికీ విద్య, వైద్యం అందుబాటులో ఉంచడమే తమ లక్ష్యమని, ప్రజా సంక్షేమాన్ని బాధ్యతగా తీసుకోవాలని, రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో మిర్యాలగూడ పట్టణంలో ఈఎస్ఐ ఆసుపత్రి,ప్రస్తుత ఆసుపత్రిని స్థాయి పెంచడం, రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారం, రింగ్రోడ్డు ఏర్పాటు, విద్య ,వైద్యానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం వంటి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతున్నదని, పేదలు, అట్టడుగు వర్గాల అభివృద్ధికి తమ ప్రభుత్వం గతం నుండి ఎన్నో. సంస్కరణలు తెచ్చిందని తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ సుధ,వైస్ చైర్మన్ , తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ ప్రాధామ్య అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రజా ప్రతినిధులకు వివరించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్,మున్సిపల్ కమిషనర్,జిల్లా అధికారులు హాజరయ్యారు.



# అధికారుల నిర్లక్ష్యం.. కాలనీవాసులకు నరకం!

**లక్ష్మిగూడ ఆర్జీకే కాలనీలో టీడీపీ నేత**

**ఉస్కామూరి విజయ్ కుమార్ నేత పర్యటన**

**బ్లాక్ 06,15 ల దుస్థితిపై ఆగ్రహం**



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 13 ( వార్త వేదిక సూర్య ) :**

అత్తాపూర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మిగూడ ఆర్జీకే కాలనీ సమస్యల నిలయంగా మారింది. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉస్కామూరి విజయ్ కుమార్ నేత పార్టీ శ్రేణులతో కలిసి కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన అడిగి తెలుసుకున్నారు.



కాలనీలోని బ్లాక్ 06 మరియు 15 అత్యంత అధ్వాన్న స్థితికి చేరుకున్నాయని, ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయంలో ప్రజలు గడుపుతున్నారని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కనీస మౌలిక సదుపాయాలు కరువై, మురుగు నీరు, అపరిశుభ్రతతో నివాసితులు రోగాల బారిన పడుతున్నా అధికారులు మొద్దునిద్ర పోతున్నారని మండిపడ్డారు. ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా? కోట్లాది రూపాయల పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వం, పేదలు ఉండే కాలనీల అభివృద్ధిని ఎందుకు విస్మరిస్తోంది? వెంటనే ఈ బ్లాకులకు మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్తిబాబు, శ్రీనివాసులు, శ్రీనివాస్ నేత, సంగప్ప స్థానికులు పాల్గొన్నారు.



# వార్త వేదిక సూర్య ఎఫెక్ట్: జలమండలి అధికారుల తక్షణ స్పందన..

**మేనేజర్ ఖాదర్, వినయ్‌ల చొరవపై బస్తీవాసుల హర్షం**



**మైలర్ దేవ్ పల్లి,మర్చి 13 ( వార్త వేదిక సూర్య ) :**

రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని దుర్గానగర్ బస్తీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యపై 'వార్త వేదిక సూర్య' పత్రికలో ప్రచురితమైన కథనం సంచలనం సృష్టించింది. "నరకప్రాయంగా మారిన దుర్గానగర్ రోడ్లు" అంటూ బస్తీవాసుల కష్టాలను కళ్లకు కట్టినట్లు వివరించిన


వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA
13 Mar 2026 - Page 3
https://epaper.vaarthavedikasurya.com/clip/17681

యాదాద్రి భువనగిరి 3

## మైలార్‌దేవ్‌పల్లిలో నరకప్రాయంగా మారిన దుర్గానగర్ రోడ్లు

- పొంగుతున్న డ్రైనేజీతో భక్తులు, బస్తీవాసుల అవస్థలు
- పట్టించుకోని జీహెచ్ఎంసీ అధికారులు.. రోగాల బారిన పడుతున్నామని ఆందోళన

మైలర్ దేవ్ పల్లి, మర్చి 12 ( వార్త వేదిక సూర్య ):

రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలారేదేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని దుర్గానగర్ బస్తీవాసులు డ్రైనేజీ సమస్యతో అల్లాడిపోతున్నారు. స్థానిక దుర్గామాత ఆలయ సమీపంలో గత కొన్ని రోజులుగా డ్రైనేజీ నీరు రోడ్లపైనే పొంగి పొర్లుతోంది. మురికి నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో అటు భక్తులు, ఇటు స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ ఆలయం వెళ్లే భక్తులు దర్శించుకునే దుర్గామాత ఆలయం వద్దే డ్రైనేజీ నీరు నిలిచిపోవడంతో భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పవిత్రమైన ఆలయానికి వెళ్లే దారిలో మురికినీటిలో నడవాల్సి వస్తోందని, దీనివల్ల ఆలయ ప్రాంగణం అపరిశుభ్రంగా మారుతోందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ నీరు ఒకేచోట నిల్వ ఉండటంతో బస్తీ అంతటా దుర్వాసన వెదజల్లుతోంది. దీనికి తోడు దోమల ఉధృతి పెరగడంతో చిన్నపిల్లలు, వృద్ధులు అంటువ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని బస్తీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేదని, కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ నీరు ఒకేచోట నిల్వ ఉండటంతో బస్తీ అంతటా దుర్వాసన వెదజల్లుతోంది. దీనికి తోడు దోమల ఉధృతి పెరగడంతో చిన్నపిల్లలు, వృద్ధులు అంటువ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని బస్తీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేదని, కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎఫెక్ట్

వార్తకు జలమండలి అధికారులు తక్షణమే స్పందించారు. పత్రికలో వచ్చిన వార్తను పరిగణ నలోకి తీసుకున్న జలమండలి సేవరేజ్ మేనేజర్ ఖాదర్, సూపర్ వైజర్ వినయ్ శుక్రవారం ఉదయం తమ సిబ్బం దితో కలిసి క్షేత్రస్థాయి లో పర్యటించారు. దుర్గామాత ఆలయ సమీ పంలో పొంగిపొర్లుతు న్న డ్రైనేజీ సమస్యను పరిశీలించి, వెంటనే మరమ్మతులు చేపట్టాల ని సిబ్బందిని ఆదేశిం చారు. దీంతో సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీ లైన్లలో ఉన్న అడ్డంకులను తొలగిం చి, రోడ్లపై నిలిచిన మురికి నీటిని క్లియర్ చేశారు.పత్రికలో వచ్చిన వార్తను పరిగణ నలోకి తీసుకున్న జల మండలి సేవరేజ్ మేనేజర్ ఖాదర్, సూపర్ వైజర్ వినయ్ శుక్రవారం ఉదయం తమ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. దుర్గామాత ఆలయ సమీపంలో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ సమస్యను పరిశీలించి, వెంటనే మరమ్మతులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. దీంతో సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీ లైన్లలో ఉన్న అడ్డంకులను తొలగించి, రోడ్లపై నిలిచిన మురికి నీటిని క్లియర్ చేశారు.చాలా కాలంగా బస్తీవాసులు అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారం కాని సమస్య, 'వార్త వేదిక సూర్య' కథనంతో గంటల వ్యవధిలోనే పరిష్కారం కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పత్రిక చూపుతున్న చొరవను వారు అభినందించారు. తక్షణమే స్పందించి పనులు పూర్తి చేయించిన జలమండలి మేనేజర్ ఖాదర్, సూపర్ వైజర్ వినయ్‌లకు బస్తీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.



# నేతాజీనగర్ పాఠశాలలో ఘనంగా 'సెల్ఫ్ గవర్నమెంట్' దినోత్సవం

**క్రమశిక్షణే విజయానికి తొలిమెట్టు: ఎంఈఓ శంకర్ రాథోడ్**

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 13 (వార్త వేదిక సూర్య) :**

ఆ తరగతి గదిలో ఈరోజు ఉపాధ్యాయులు లేరు.. కానీ పాఠాలు మాత్రం ఆగలేదు. బ్లాక్ బోర్డు ముందు నిలబడి ఒక విద్యార్థి పాఠం చెబుతుంటే, మిగిలిన వారంతా క్రమశిక్షణతో వింటున్నారు. నేతాజీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన "సెల్ఫ్ గవర్నమెంట్" (స్వయం పరిపాలన) దినోత్సవం అచ్చం ఇలాగే స్ఫూర్తిదాయకంగా సాగింది. సాధారణంగా పాఠశాల అంటే ఉపాధ్యాయులు పాఠాలు చెప్పడం, విద్యార్థులు వినడం చూస్తుంటాం. కానీ, నేతాజీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఇందుకు భిన్నమైన దృశ్యానికి వేదికైంది. అక్కడ ఉపాధ్యాయులే విద్యార్థులయ్యారు.. విద్యార్థులే గురువులయ్యారు! "సెల్ఫ్ గవర్నమెంట్" (స్వయం పరిపాలన) దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రాంగణం అంతా ఉత్సాహభరిత వాతావరణంతో నిండిపోయింది. విద్యార్థుల్లో దాగి ఉన్న నాయకత్వ ప్రతిభను వెలికితీస్తూ, వారిని బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఈ ప్రత్యేక రోజున పాఠశాలలోని సుమారు 35 మంది విద్యార్థులు ఉపాధ్యాయుల బాధ్యతలను స్వీకరించారు. చేతిలో చాక్ పీస్ పట్టుకుని, నల్లబల్లపై పాఠాలు రాస్తూ, తోటి విద్యార్థులకు ఎంతో ఓపికగా పాఠాలు బోధించారు. కేవలం బోధనకే పరిమితం కాకుండా, పాఠశాల క్రమశిక్షణను, తరగతి గదుల నిర్వహణను వారు చూసుకున్న తీరు అబ్బురపరిచింది. విద్యార్థి హెచ్ ఎంగా మనోహర్, కాంప్లెక్స్ హెచ్ఎంగా వారలక్ష్మి, ఎంఈఓగా డి. కుమారి ఎఎంఓ కె. వికాస్ వ్యవహరించి, పాఠశాల పరిపాలనను సమర్థవంతంగా నిర్వహించి తనలోని నాయకత్వ పటిమను చాటాడు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే చదువుతో పాటు వ్యక్తిత్వం చాలా ముఖ్యం. ఎవరైతే ఓపికగా వినడం, నిరంతరం నేర్చుకోవడం అలవాటు చేసుకుంటారో, వారు భవిష్యత్తులో అద్భుతంగా మాట్లాడగలరు మరియు తమ ప్రతిభను ప్రపంచానికి చాటగలరు. క్రమశిక్షణను జీవనశైలిగా మార్చుకుని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. రేపు మీరు సమాజంలో అత్యున్నత పదవులను అలంకరించే స్థాయికి ఎదగాలి" అని ఆయన పిలుపునిచ్చారు. పాఠశాల హెచ్.ఎం ప్రమీల మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు. నేటి పోటీ ప్రపంచంలో నెగ్గుకురావాలంటే కేవలం పాఠ్యపుస్తకాలు చదివితే సరిపోదు. సామాజిక బాధ్యత, నాయకత్వం, తోటివారిని కలుపుకుపోయే తత్వం ఉండాలి. పట్టుదల, క్రమశిక్షణతో చదివితేనే మీ భవిష్యత్తు బంగారుమయం అవుతుంది అని ఆమె దిశానిర్దేశం చేశారు. నవయువ యూత్ క్లబ్ ప్రతినిధులు కొంపల్లి జగదీష్, గోంత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. పాఠశాల దశ నుంచే విద్యార్థులకు ఇలాంటి బాధ్యతలు అప్పగించడం వల్ల వారిలో నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయి. కేవలం చదువు మాత్రమే కాకుండా సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలి. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి గ్రామానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలి అని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు మమత, మహేశ్వర్, యాదమ్మ, లక్ష్మిలతో పాటు శ్రీరాంనగర్ పాఠశాల ఉపాధ్యాయులు అల్లావలి, ఆశాజ్యోతి పాల్గొన్నారు.











# ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

**మొల్లమాంబ జయంతి వేడుకను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి తోటపల్లి కిరణ్**

**దేవరకొండ, మార్చి 13 (వార్తా వేదిక సూర్య )**

తొలి తెలుగు మహిళా కవయిత్రి శ్రీ శ్రీ శ్రీ మొల్ల మాంబ గారి జయంతి వేడుకను దేవరకొండ నియోజక వర్గం కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. మొల్లమాంబ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బ రికాయలు కొట్టి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గం కుమ్మరి శాలివా హన సంఘం అధ్యక్షులు తోటపల్లి కిరణ్ మాట్లాడుతూ రామాయణాన్ని తెలుగులో స్పష్టమైన పదజాలంతో రచించిన ఆతుకూరి మొల్ల గారు మా కులంలో పుట్టడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఆమె స్వయాన దైవాంశ సంభూతురాలు కావడంతో శ్రీరామ చంద్ర భక్తురాలై కవితలు రాసిందన్నారు. 16వ శతాబ్దం శ్రీకృష్ణదేవరా యల కాలంలో బహుముఖ ప్రజ్ఞాశాలు అయిన కవులలో ఒకరిగా పేరొందడం గర్వకారణం అన్నారు. అలాంటి మహానుభావురాలి జయంతి వేడుకను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముల్లమాంబ గారి జయంతి వేడుకను అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో బొడ్డుపల్లి ఎల్లయ్య, నీలకంఠం రాములు, ఏరు కొండ రాము, మాడుగుల యాదగిరి, బొడ్డుపల్లి మల్లయ్య, తోటపల్లి వెంకటయ్య, తోటపల్లి శ్రీను, సిలువేరు శ్రీధర్, తోటపల్లి శ్రీనివాస్, గణపురం యాదగిరి, బొడ్డుపల్లి మల్లికార్జున్, బొడ్డుపల్లి రామకృష్ణ, బొడ్డుపల్లి మల్లేష్, నెల్లికంటి గోపి, వెంకటాపురం నగేష్, శివ,తోటపల్లి వెంకటేష్, శంకర్, కిరణ్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.





## 10వ తరగతి విద్యార్థులందరికీ ఆర్థిక శుభాకాంక్షలు

▶ స్ఫూర్తి ఆర్గనైజేషన్ జెంట్ సెక్రెటరీ దానప్ప గారి చంద్రశేఖర్

▶ ఎస్ఎస్సి విద్యార్థులందరూ ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాదించాలి



మహేశ్వరం మార్చి 13 (వార్త వేదిక సూర్య) : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 10వ తరగతి (ఎస్ఎస్సి) పరీక్షలకు హాజరుకాబోతున్న లక్షలాది మంది విద్యార్థులకు తెలంగాణ సామాజిక స్ఫూర్తి ఆర్గనైజేషన్ జెంట్ సెక్రెటరీ దానప్పగారి చంద్రశేఖర్ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తుకు తొలి మెట్టైన ఈ పరీక్షలను ప్రతి విద్యార్థి ధైర్యం, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని సూచించారు. భయం,ఆందోళన, ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతమైన మనసుతో పరీక్షలు రాస్తే తప్పకుండా మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు తమలోని ప్రతిభను నమ్ముకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు.పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తైన నేపథ్యంలో విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి ఉజ్వల భవిష్యత్తుకు ముందడుగు వేయాలని తెలంగాణ స్ఫూర్తి ఆర్గనైజేషన్ జెంట్ సెక్రెటరీ తెలిపారు,

## ఓరియంటేషన్ శిక్షణలో పాల్గొన్న గోపరాజుపల్లి వార్డు సభ్యులు



వలిగొండ: మార్చి 13 (వార్తావేదిక సూర్య): తెలంగాణ గ్రామీణ అభివృద్ధి సంస్థ తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయతీ వార్డు సభ్యుల జనరల్ ఓరియంటేషన్ శిక్షణ వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి గోపరాజుపల్లికి చెందిన వార్డు సభ్యులు పాల్గొని అధికారులచే ధృవీకరణ పత్రాలను పొందారు. ఈ కార్యక్రమంలో అక్కంపల్లి గ్రామపంచాయతీ సెక్రెటరీ, నవనీత, ఇన్చార్జి సెక్రెటరీ జలంధర్ రెడ్డి ,వార్డు సభ్యులు, గాజుల లక్ష్మమ్మ, పాలకూర్ల బాలమ్మ, సంగిశెట్టి సంతోష, కట్ట లావణ్య, పోలబోయిన లింగస్వామి, మంటిపల్లి నరేష్, నీలం నరేష్, కారబోరా వనం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధిగా తాడూరు శ్రీనివాస్ ఎంపిక పట్ల హర్షం



మోత్కూరు, మార్చి 13 (వార్తా వేదిక సూర్య): భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎంబీసీ మాజీ కార్పొరేషన్ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్ ఎంపిక పట్ల మండల బాజపా మండల ఉపాధ్యక్షులు , నాకు పనక బండ ఉపసర్పంచ్ రాధారపు మల్లేశం, మండల నాయకులు నిలిగొండ నరేష్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఈ మేరకు హైదరాబాద్ బాజపా రాష్ట్ర కార్యాలయంలో శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తాడూరు శ్రీనివాస్ ఇలాంటి పదవులు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు

▶ సుద్దాల కాంగ్రెస్ పార్టీ మాజీ కో ఆప్షన్ దంతురి మల్లయ్య గౌడ్



గుండాల, మార్చి 13 (వార్తవేదిక సూర్య) : శనివారం జరగబోయే 10వ తరగతి విద్యార్థులందరూ ఏకాగ్రతతో చదివి పరీక్షలు మంచిగా వ్రాయాలని, కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మీ పాఠశాలలకు, మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నానాని అన్నారు.విద్యార్థులందరూ సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని,ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాసి మంచి ఫలితాలు సాధించి అలాగే గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు బైక్ లిఫ్ట్ అడిగితే ఇవ్వండి. సకాలంలో ఎగ్జామ్ సెంటర్ల దగ్గర విద్యార్థులను దింపి సహకరించండి అని కోరుచున్నానాని అన్నారు.విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేయునది ఏమనగా మీకు ఏదైనా అత్యవసరం ఉన్న 100 కి తెలుపగలరు. పరీక్ష కేంద్రానికి 30 నిమిషాల ముందుగా చేరుకోవాలి పరీక్ష రాయడానికి కావలసిన సామాగ్రిని (హాల్ టికెట్ ,పెన్ను, పెన్సిల్, స్కేలు ,రబ్బర్ ,షార్ప్నర్) కచ్చితంగా తీసుకొని వెళ్ళాలి ధైర్యంగా ముందడుగు వేసి సాధన, కృషి,పట్టుదల,జిజ్ఞాస ఆత్మవిశ్వాసంతో ప్రయత్నిస్తే విజయం మీ సొంతం అవుతుందని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

- ఎంఈఓ






మోత్కూరు, మార్చి 13 ,(వార్త వేదిక సూర్య); ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాశాధికారి (ఎంఈఓ ) టి సత్యనారాయణ అన్నారు. మండలంలోని పాలడుగు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అంతటి భగవంత్, ఉప సర్పంచ్ దడిపల్లి సైదులు ఏఏ పీసీ చైర్మన్ ఎం శైలజ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అరవింద రాయుడు, ఎంపీపీస్ ప్రధానోపాధ్యాయులు ఎం కమలాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంస్కృతి కార్యక్రమం పలువురిని ఆకట్టుకున్నాయి.

# చేనేత రంగానికి రూ.4000 కోట్ల బడ్జెట్ లో కేటాయించాలి

▶ వనం శాంతి కుమార్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు.

మోత్కూరు, మార్చి 13 (వార్తా వేదిక సూర్య ): చేనేత కార్మికులకు త్రిఫ్ట్ పథకంలో కార్మికులకు 1200 అనుబంధ కార్మికులకు 800 రికవరీ డిపాజిట్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం 4000 బ్యాంకులో 9 నెలల డిపాజిట్ చేయడం లేదని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతా రాములు చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ కలిసి హైదారాబాద్ లోని ఆయన నివాసంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత భరోసా పథకం అమలు చేస్తామని, జియో టాగ్ ఉన్న చేనేత కార్మికుడికి నెలకు ₹2000, అనుబంధ కార్మికుడికి 500 రూపాయలు చొప్పున బ్యాంకు అకౌంట్లో వేస్తామని ఎన్నికల ముందు అనేక హామీలను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చి నేటికి రెండున్నర ఏళ్లు దాటిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. నేతన్న భీమా పథకంలో 59 సంవత్సరాలు లోపల ఇన్సూరెన్స్ కంపెనీలు ఇవ్వగా 59 సంవత్సరాలు నిండిన తర్వాత టెస్కో ద్వారా ఎక్స్గ్రేసియా ఇస్తున్నారని ఈ డబ్బులు కూడా ఏడాది దాటిన అతిగతీ లేదన్నారు. బడ్జెట్ లో చేనేతకు గత సంవత్సరం ₹2,000 కేటాయించడం వల్లనే హ్యాండ్లూమ్ టెక్స్ టైల్స్ దగ్గర డబ్బులు లేకపోవడం వల్ల పథకాల అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు 2026బి27 రాష్ట్ర బడ్జెట్ లోనైన చేనేతకు రెండువేల కోట్లు, టెక్స్ టైల్స్ కు మరో రెండు వేల కోట్ల రూపాయలను కేటాయించి చేనేతకు రావాల్సిన అన్ని పథకాలను వర్తింపజేయాలని భట్టి విక్రమార్క ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు శాంతి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్కాల చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి ముషం నరహరి పాల్గొన్నారు.



## విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవ్వకుండా బోర్డు పరీక్షలు వ్రాయాలి

▶ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్




రామన్నపేట: మార్చి 13(వార్తా వేదిక సూర్య) ఎస్ఎఫ్ఐ రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో గత ఆదివారం రోజున పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది అందులో భాగంగా టాలెంట్స్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి కార్యక్రమం రామన్నపేట మండల కేంద్రం లోని కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ స్కూల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ పాల్గొని సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా ఎలాంటి భయాందోళనకు గురి అవ్వకుండా ఒత్తిడి లేకుండా ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలని పరీక్షల సమయంలో సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని మొబైల్ ఫోన్స్ వాడొద్దని సరైన సమయాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు పరీక్షలు రాసి వారికి, వారి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఈ జిల్లాలో రామన్నపేట మండలం మొదటి స్థానంలో వచ్చే విధంగా విద్యార్థులు మంచి ప్రయత్నం చేయాలన్నారు మండల స్థాయిలో మొదటి బహుమతి కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ సుంచ ప్రణతి ద్వితీయ బహుమతి వివేకనంద హై స్కూల్ కట్ట హరిణి సాధించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ఎఫ్ఐ నాయకులు బుంగ చంటి ఎరుముల శంకర్ భుఖ్య సంతోష్ నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయమే మేలు..

**భావితరాల భవిష్యత్తుకు జీవం**

మోత్కూరు, మార్చి 13 ( వార్త వేదిక సూర్య ): కేంద్రీయ వ్యవసాయం భవిష్యత్ తరాలకు మెరుగైన ఆరోగ్యాన్ని అందించుటకు ప్రతి ఒక్క రైతు తమ ఇంటి ఆహారం కోసం సేంద్రీయ వ్యవసాయం వైపు వెళ్లే ప్రయత్నం చేయాలని మదర్ తెరిసా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఫాదర్ పోలిశెట్టి జూలియన్ కోరారు. శుక్రవారం మండలంలోని పాలడుగు గ్రామంలో శ్రీ మత్స్యగిరి రైతు ఉత్పత్తి దారుల సంఘం వారి ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఆరోగ్యంగా ఉన్నప్పుడే రాజ్యం సుభిక్షంగా ఉంటుందన్నారు.నేటి వ్యవసాయం ప్రక్రియలో ప్రేమ సింహారకమైన ఎరువులను వాడి పండించిన ఆహార పదార్థాలను తినటం మూలంగా రకరకాల క్యాన్సర్లు షుగర్ ను భయంకరమైన రోగాలకు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశం షుగర్ వ్యాధికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచిందని.. ఇప్పటికైనా రైతులంతా తమ సేంద్రీయ పంటల ద్వారా అడ్డుకట్ట వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అంతటి భగవంత్ , ఉపసర్పంచ్ దడిపల్లి సైదులు, మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్,మత్స్యగిరి రైతు సంఘం పత్తి దారుల సంఘం డైరెక్టర్లు ముక్కాముల మత్స్యగిరి, యాస మాధవి, భూపాల్ రెడ్డి, యాదయ్య, రైతులు సింగిరెడ్డి నర్సింహ్మారెడ్డి గొర్ల బిక్షం, మత్స్య గిరి, పులగం కవిత, కొంపల్లి నర్సమ్మ, ముక్కెర్ల మహేష్, కొంపల్లి అంజయ్య, అల్లా సోమప్ప, మోత్కూరు చిటికలయ్య, నర్సయ్య, మల్లికార్జున్, వెంకన్న, మరిపెల్లి ఉమేష్, సంగం సీఈఓ నర్సింహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

మోత్కూరు, మార్చి 13 (వార్త వేదిక సూర్య): పాఠశాల విద్యలో కీలక దశ పదవ తరగతిదని ఈ దశలో నేర్చుకున్న చదువు, క్రమశిక్షణ ఉపాధ్యాయులు నేర్పిన పలు అంశాలు భవిష్యత్ లో ఎంతో ఉపయోగపడతాయని మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 103 విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు ఇతర సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న గుప్తా మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ పాఠశాలలో 100 కు 100% ఫలితాలను సాధించి జిల్లాలో అగ్రస్థానంగా నిలపాలని విద్యార్థులను కోరారు. పరీక్ష ఫలితాలలో 10/10 మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ నగదు పురస్కారం ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రథమ స్థానం 5016 ద్వితీయ స్థానం 3016 తృతీయ స్థానం 2016 రూపాయలను ఇస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.






## పూడికతీత పనులను ఎంపీడీవో పరిశీలన



మోత్కూరు, మార్చి 13 (వార్తా వేదిక సూర్య ) : మండలంలోని పాలడుగు చెరువు నుండి దత్తప్పగూడెం మట్లకుంట చెరువు వరకు గల కాల్వ పూడికతీత పనులను శుక్రవారం ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో నిర్దేశించిన కొలతల మేరకే నాణ్యతగా పనిచేయడం వలన ప్రభుత్వం నిర్దేశించిన రోజుకు 307 రూపాయలు వేతనం పొందవచ్చునని అన్నారు. ఎన్ ఎంఎం ఎస్ హాజరు ఉన్న వారు మాత్రమే ఉపాధి హామీ పనులకు హాజరుకావాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో రాబోతున్న మార్పుల గురించి, ఎన్ ఎం ఎస్ ప్రాముఖ్యత పై ఎంపీడీవో వివరించారు. నాణ్యతతో కూడిన పనులను ఉపాధి హామీ కూలీలతో చేయిస్తున్న క్షేత్ర సహాయకుడు కంచర్ల సోమిరెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కరుణాకర్, క్షేత్ర సహాయకుడు సోమిరెడ్డి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



## అక్షరాభ్యాసం నిర్వహించిన సర్పంచ్ బొడిగే లింగస్వామి గౌడ్



వలిగొండ:మార్చి 13(వార్తా వేదిక సూర్య) : వలిగొండ మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో శుక్రవారం అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ బొడిగే లింగస్వామి విద్యార్థులచే అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి చిన్న పిల్లలకుఅన్నప్రసాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంగన్వాడి సిబ్బందితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. గ్రామంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాన్లు పెన్నులు తదితర సామాగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకమండలి సభ్యులు, అంగన్వాడి సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 287
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
శనివారం,
మార్చి 14, 2026

## అగ్నిమాపక నివారణపై విద్యార్థులకు అవగాహన



**రామన్నపేట, మార్చి 13 మార్చి ( వార్త వేదిక సూర్య ):** అకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రామన్నపేట స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి. మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వివేకానంద మోడల్ స్కూల్ ల్లో స్థానిక అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకస్మాత్తుగా ఏర్పడే అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తలు చర్యలు తీసుకుని విధానాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ ఫైటర్ రామనర్సయ్య సిబ్బంది మీర్జా షఫీ బేగ్, మహేశ్వరం పాండు, ఆర్.సురేష్, జె.వెంకటేశం, పాఠశాల కరస్పాండెంట్ తిరుగుడు మల్లికార్జున్, ఉపాధ్యాయులు నాగరాజు, మాధవి, అమూల్య, విద్యాసాగర్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**రామన్నపేట మార్చి 13 ( వార్త వేదిక సూర్య ):** ఇంద్రపాలనగరం లో ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మజీద్ లో ముస్లిం సోదరులకు గర్ధాస్ విక్రమ్ సర్పంచ్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు . ఈకార్యక్రమం లో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి,వార్డ్ మెంబెర్లు,యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్,ముస్లిం మతపెద్దలు,ముస్లిం సోదరులు, సీనియర్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

**- దబ్బటి శేఖర్**



**భువనగిరి ,మార్చి 13 (వార్త వేదిక సూర్య)** సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ మార్చి 14 నుండి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ముందుగా శు భాకాంక్షలు తెలియజేస్తూ పరీక్షలు సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఇష్టంతో చదివి నిర్భయంగా పరీక్షలు రాయాలని దబ్బుటి శేఖర్ విద్యార్థిని విద్యార్థులకు పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

# గుండ్రాంపల్లి గుట్ట వద్ద శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా రెండో రోజు ఘనంగా రుద్రహోమం

**చిట్యాల ,మార్చి 13, (వార్త వేదిక సూర్య):** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని గుట్ట పైన గల శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా గురువారం రోజున ఉత్సవ కమిటీ చైర్మన్ బుస్సు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గణపతి పూజ రుద్ర హోమం ఘనంగా నిర్వహి ంచడం జరిగింది ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ బుస్సు శ్రీనివాస్ తెలిపారు ప్రతి సంవత్సరం పాల్గొన అష్టమి నుండి పాల్గొన్న బహుళ చతుర్దశి వరకు గుట్టపైన బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.









**రామలింగేశ్వర స్వామి ఆలయ చరిత్ర**

శ్రీ రామలింగేశ్వర స్వామి దివ్య చరిత్ర త్రేతా యుగంలో లంకలో ఉన్న సీతమ్మను తీసుకురావడానికి లంకకు వెళ్లిన శ్రీరామచంద్రుడు రామ రావణ యుద్ధంలో రావణాసురుడు ఆవసాన దశలో ఉన్న పుడు శ్రీరామచంద్రునితో ఇలా అన్నాడు రామా నేను పరమశివ భక్తున్ని నేను నా దైవానికి కోటిలింగాలని ప్రతిష్టించాలని నా కోరిక అట్టి లింగాలను నేను ప్రతిష్ఠించలేకపోతున్నాను కావున నీవు యుద్ధంలో నన్ను జయించినావు కనుక నా యొక్క కోరికలు తీర్చాలంటూ వేడుకున్నాడు.

రావణాసురుని చివరి కోరిక మేరకు శ్రీరామచంద్రుడు వివిధ ప్రాంతాలలో శివలింగాలను ప్రతిష్టించుకుంటూ వెళ్తూ గుండ్రాంపల్లి వద్ద. పచ్చని చెట్లతో కూడిన ఎత్తైన కొండపైన పకృతి రమణీయమైన ప్రదేశంలో పంచలింగాలను ప్రతిష్టించాడని స్థల పురాణం చెబుతుంది. పంచలింగాలు అనగా మొదటిది వాయు లింగం. రెండవది పృధ్వి లింగం. మూడవది తేజో లింగం. నాల్గవది ఆకాశ లింగం. ఐదవది జల లింగం.

కాకతీయ కాలంలాటి చివరి రాజు అయిన ప్రతాపరుద్రుని భార్య రాణి ముప్పమ దేవి 1316 సంవత్సరంలో ఇక్కడ పర్యటించినట్లు చారిత్రక ఆధా రాలు ఉన్నాయి. ఇక్కడి పంచలింగాలను దర్శిం చుకున్న తరుణంలో ఇక్కడ ఒక అద్భుతమైన శివా లయాన్ని నిర్మించాలని అనుకున్నారు వేను వెంటనే శివాలయంను నిర్మించారు.

ఇక్కడ శివాలయం తో పాటు గుట్ట కింద బాగాన ఏకాశిలతో కూడిన ఒక అద్భుతమైన భారీ నంది విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నంది విగ్రహం పై 2001 సంవత్సరములు కొందరు ముష్కరులు నంది యొక్క చెవులని ముందు భాగాన్ని ధ్వంసం చేయడం జరిగింది. ఆ తర్వాత 2003 గుప్త నిధుల పేరుతో ఈ భారీ నంది విగ్రహాన్ని రెండు ముక్కలుగా చేయడం ఇప్పుడు ఈ విగ్రహాన్ని త ాత్కాలికంగా అతికించి ఈ నంది విగ్రహం ముందు మరొక నంది విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.





గుట్ట ఉత్తరభాగాన కాకతీయుల కాలంలో నిర్మించిన రాతి కట్టడాలతో సుందరమైన కోనేరు నిర్మించడం జరిగింది పంచలింగాలను దర్శించుకునే ముందు ఈ కోనేరులో సానంఆచరించి పంచలింగాల ను దర్శించుకునే ఆనవాయితీ ఉంది ఈ కోనేరు కట్ట డం చూడడానికి అందమైన గదులతో నిర్మితమైనది. పూర్వకాలంలో రాజులు యోగులు ఋషులు ఈ కోనేరు లో సానంమాచరించి ధ్యానం చేసేవారు. కాలక్రమేనా కోనేరు శిధిలమవడంతో ఈ మధ్యనే భక్తుల ప్రమేయంతో కోనేరుని పునరుద్దించుకున్నారు. పక్కనే ఉన్న చెరువులో నీటి ఉండడం ద్వారా కోనేరులో పుష్కలంగా నీరు ఉంటుంది. ఈ కోనేరు గుట్ట పైన ఉన్న పంచలింగాలకు పుష్కరిణి గా పిలబడుతుంది. కోనేరులో స్థానమాచరిస్తే సంపూర్ణ ఆశీస్సులుగా పొందుతారని ప్రతీతి.

ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా గ్రామంలోని గర్భగుడిలో ఉ న్నటువంటి ఉత్సవ విగ్రహాలని ఊరేగింపుగా గుట్టపైకి తీసుకెళ్లి గుట్టపై ప్రత్యేక పూజలు చేసి

ప్రతి సంవత్సరం పాల్గుణ మాస బహుళ అష్టమి నుండి పాల్గుణ బహుళ చతుర్దశి వరకు బ్రహ్మోత్స వాలు నిర్వహిస్తారు. పాల్గుణ బహుళ దశమి రోజున పార్వతీ పరమేశ్వరులకు కళ్యాణోత్సవాన్ని మరియు చిన్నరథోత్సవాన్ని నిర్వహిస్తారు. పాల్గుణ బహుళ ఏకాదశి రోజున పెద్ద రథోత్సవం. అగ్నిగుండాలు నిర్వహిస్తారు.పాల్గుణ బహుళ ద్వాదశి రోజున చక్ర రథోత్సవం ఘనంగా నిర్వహించి తెల్లవారుజామున చతుర్దశి రోజున గ్రామ గర్భగుడి ప్రవేశం స్వామివారి చేస్తారు. ఈ ఆలయంలో ప్రతి అమావాస్య రోజున వేలాది మంది భక్తులతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు నిర్వహిస్తారు ఈ మధ్యనే అమావాస్య రోజున జాగరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన

**మోత్కూరు, మార్చి 13 (వార్త వేదిక సూర్య)** విద్యార్థులు అగ్నిప్రమాదుల పట్ల అవగాహన కలిగి ఉండటం వల్ల తమ చుట్టుపక్కల వారిని చైతన్య వంతులు చేసి ప్రమాదాలను నివారించవచ్చని అగ్నిమాపక కేంద్రం స్టేషన్ ఎస్సై భీముడు అన్నా రు. శుక్రవారం స్థానిక లిటిల్ పవర్ ఉన్నత పాఠ శాలలో విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు అగ్నిమాపక పరికరాలు ప్రమాదాల అవగాహన వినియోగించే పరికరాలను ప్రదర్శిం చారు. విద్యార్థులు వాటిని తిలకించి అవి ఏ విధంగా వినియోగిస్తారో అగ్నిమాపక అధికారులను తెలుసుకున్నారు. ప్రమాదాలకు కారణమయ్యే గాలి నుండి వచ్చే గాలి, మండే పదార్థం, వేడి, ఈ మూడింటిలో ఒక దానిని కంట్రోల్ చేస్తే ప్రమాదం నివారించవచ్చు అన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తదితర ప్రమాదాలకు ఏ విధంగా జాగ్రత్తలు పాటించే పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమానికి ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఓ సత్యనాథ్ అధ్యక్షతన వహించగా ఫైర్ స్టేషన్ అధికారులు డి.నరేష్, బి రవీందర్ నాయక్, పి.రామకృష్ణ , సిద్ధిక్ పాఠశాల సిబ్బంది ప్రతాప్



బి చిట్టిబాబు, కే శోభ , సబితా, రామకృష్ణ నర్సయ్య, రవి చందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం

**రామన్నపేట, మార్చి 13 మార్చి ( వార్త వేదిక సూర్య ):**

పట్టణ కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ంలో పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన పారిశుద్ధ కార్మికుడు గాదే నరసింహ కుటుంబానికి సర్పంచ్ గరిక సత్యనారాయణ గ్రామపంచాయతీ నిధుల నుండి 33వేలు ఆర్థిక సహాయని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మా ట్లాడుతూ..... గ్రామపంచాయతీలో పని చేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన నరసింహ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోటే రమేష్, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, వార్డు సభ్యులు, నాయకులు ఎండి అక్రమ్, జాడ సంతోష్, కొమ్ము శేఖర్, మోటె మహేష్, కొమ్ము రామస్వామి, అన్వర్, నకరకంటి సుదర్శన్, గొరిగే శేఖర్, బండ లింగస్వామి, రాపోలు ఉపేందర్, ఊట్కూరు శీను, గ్రామపంచాయతీ సిబ్బంది రాజ్ కుమార్, నకిరేకంటి రాము, గాదె యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ సిటిజన్స్‌కు షరతులు లేకుండా పెన్షన్ ఇవ్వాలి

**రామన్నపేట, మార్చి 13 ( వార్త వేదిక సూర్య ):**

రామన్నపేట మండల సీనియర్ సిటిజన్స్ మండల అధ్యక్షులు జెల్ల శ్రీరాములు అధ్యక్షతన జరిగిన రామన్నపే ఎట మండలం సీనియర్ సిటిజన్స్ కమిటీ సమావేశం లో.... ఆల్ సీనియర్ సిటిజన్స్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపోలు నరసయ్య పాల్గొన్నారు... ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి సీనియర్ సిటిజన్స్ కు ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు... ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నాయని భూములు ఉన్నాయని కొంతమంది సీనియర్ సిటిజన్స్ కు పెన్షన్ ఇవ్వని కారణంగా వారు నిరాదరణకు గురవుతున్న విషయాలు ప్రభుత్వం ఆలోచన చేయాలని అన్నారు.. సీనియర్ సిటిజన్స్ కు రామన్నపేట మండలంలో ఎలాంటి ఇబ్బందులు జరిగిన మండల శాఖను సంప్రదిం చాలని వారి సమస్యలు పరిష్కారం కాని ఎడల రాష్ట్ర కమిటీ నుండి సమస్య పరిష్కారం అయ్యే విధంగా సీనియర్ సిటి జన్స్ కు రాష్ట్ర కమిటీ అండగా ఉంటుందని అన్నారు. ఈ



యొక్క సమావేశంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నరసింహా సిరిపురం చేనేత సహకార సంఘం అధ్యక్షులు అప్పం రామేశ్వరం సీనియర్ సిటిజన్స్ మండల కార్యదర్శి కూనూరు సుదర్శన్ సీనియర్ సిటిజన్స్ మండల ఉపాధ్యక్షులు మిర్యాల భాస్కర్ నాయకులు మిరియాల రామలింగం రాపోలు లక్ష్మీనారాయణ రాపోలు విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**